ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 257 పేజీలు: 8+16 వెల: 6.50



భారత్ - కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు
ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం! 5


## అర్థశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### సంపద అసమానతలపై పరిశోధనలు చేసిన డారెన్, సిమోన్, రాబిన్‌సన్



**స్టాక్‌హోం, అక్టోబరు 14:** అర్థశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. 2024 సంవత్సరానికి ముగ్గురికి అందించనుంది. దేశాల మధ్య సంపదలో అసమానతలపై పరిశోధనలకు గానూ డారెన్ >>2

## ప్రధాని మోడీతో ఢిల్లీ కొత్త సిఎం భేటీ



సోమవారం ప్రధానితో భేటీ అయిన ఢిల్లీ సిఎం అతిశీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆప్ సీనియర్‌నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియరాలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిశి సమావేశంలో కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. >>2



సోమవారం హైదరాబాద్‌లో ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ దృశ్యం

## మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

### ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. సోమవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సిఎం రేవంత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ పురోగతిపై ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ ఛైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలకు సిఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్,లిథియం, >>2

# హైకోర్టుకు మూసీ బాధితులు

## తమ ఇళ్లను కూల్చవద్దంటూ బోర్డులు పెట్టిన యజమానులు




తమ ఇళ్లను కూల్చవద్దంటూ హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఏర్పాటు చేసిన బోర్డులు

### స్టే ఇవ్వాలని హైకోర్టుకు బాధితుల విన్నపం

### గత నెల దాఖలైన పిటిషన్లపై రేపు విచారణ

### మూసీ నిర్వాసితులను ఆదుకొంటామని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు14:** మూసీ రివర్ ప్రాజెక్ట్ బాధితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తమ ఇళ్లపై అధికారులు మార్కింగ్ చేయడంతో తీవ్ర ఆందోళనకు గురైన బాధితులు.. ప్రభుత్వం తమ ఇళ్లను కూలగొట్టే అవకాశం ఉందని హైకోర్టు మెట్లు ఎక్కారు. దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, తమ ఇళ్లను కూలగొట్టకుండా ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని బాధితులు హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. మూసీ బాధితుల పిటీషన్లపై మంగళవారం(అక్టోబర్ 15వ తేదీన) హైకోర్టులో విచారణ జరగనుంది. ఇదిలా ఉండగా తమ ఇండ్లను కూల్చివేయదంటూ మూసీ పరివాహక ప్రాంతాలను ప్రజలు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నట్లు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి,పణిగిరి కాలనీ, సత్యానగర్,కొత్తపేటలో మూసీ పరివాహక ప్రాంతాల్లో ఏ ఇంటి వద్ద చూసినా కోర్టు స్టేలే దర్శనమిస్తున్నాయి. దాదాపు 100 ఇండ్ల యజమానులు >>2

## ఇడి కస్టడీలో సాహితీ ఇన్‌ఫ్రా ఎండి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తక్కువ ధరకు అపార్ట్‌మెంట్లు నిర్మిస్తానని నమ్మించి మూడు వేల మందికి పైగా అమాయకులను నిండా ముంచి రెండు వేల కోట్ల రూపాయలను దోచుకున్న సాహితి ఇన్‌ఫ్రా ఎండి బూదాటి లక్ష్మీ నారాయణను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు సోమవారం ఐదు రోజుల కస్టడీ విచారణ నిమిత్తం తమ అదుపులోకి తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ కేంద్రంగా ఇతను ఈ గోల్‌మాల్ వ్యవహారాలకు పాల్పడడం తెలిసి ందే. రెండేళ్ల క్రితం జరిగిన ఈ స్కాంలో ఏడాది క్రితం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేయడం విదితమే. లక్ష్మీనారాయణతోపాటు ఇతని సహచరులు కూడా అప్పట్లో అరెస్టయ్యారు. కొన్ని నెలల తరువాత వీరంతా బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా సాహితి ఇన్‌ఫ్రా అక్రమాస్తుల చిట్టాను సిసిఎస్ పోలీసులు గుర్తించి ఇం దులో వెయ్యి కోట్ల రూపాయల వరకు ఆస్తులను జప్తు చేశారు. ఈ కేసులో తమకు న్యాయం చేయాలని బాధితులు ఇప్పటికీ ఆందోళన చేస్తూనే వున్నారు. మరో వైపు సాహితి ఇన్‌ఫ్రా కేసులో మనీలాండరింగ్ కోణంలో విచారించేందుకు నిర్ణయించిన ఈడీ ఇందుకు సంబంధించి >>2



## 'క్యాట్'ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

### ఆమ్రపాలి సహా నలుగురు పిటిషన్ దాఖలు

### డిఒపిటి ఉత్తర్వులను రద్దు చేయాలని విన్నపం

### నేడు విచారణ చేపట్టనున్న కేంద్ర ట్రిబ్యునల్

### ఎపి కేడర్ ఐఎఎస్‌లను తెలంగాణలో కొనసాగించాలని కేంద్రానికి లేఖ రాసే ఆలోచనలో రాష్ట్ర సర్కార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** తెలంగాణలోని పలువురు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు తమను ఇక్కడే ఉంచాలని కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్‌ను (క్యాట్) ఆశ్రయించారు. డివోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు అమ్రపాలి, సృజన, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ క్యాట్‌లో వేర్వేరుగా పిటీషన్‌లు సోమవారంనాడు దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని వాకాటి కరుణ,వాణి ప్రసాద్,ఆమ్రపాలి కోరగా,ఏపిలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ అధికారిణి సృజన విన్నవించారు.ఈ పిటీషన్లపై క్యాట్ మంగళవారం విచారణ చేపట్టనుంది.కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ ఆదేశాలతో ఇటు తెలంగాణ,అటు ఆంధ్రప్రదేశ్‌లలో కొనసాగుతున్న ఐఏఎస్,ఐపిఎస్ కేడర్ అధికారులు పునర్విభజన యాక్ట్ ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం(డిఓపిటీ) ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు డిఓపిటీ కార్యదర్శి ఆర్డర్స్ సైతం జారీ చేశారు. తెలంగాణలో ఉన్న పలువురు ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 16న జాయిన్ కావాలని డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో డిఓపిటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పలువురు ఐఏఎస్ అధికారులు సోమవారం క్యాట్‌ను ఆశ్రయించారు. కాగా, ఏపీకి కేటాయించి తెలంగాణలో కొనసాగుతున్న వారిలో ఐఏఎస్ ఆఫీసర్స్ వాణీ ప్రసాద్,వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్,ఆమ్రపాలి, ప్రశాంతి, ఐపిఎస్ కేడర్‌కు చెందిన అధికారులు అంజనీ కుమార్,అభిలాశ్ బిస్త్, అభిషేక్ మహంతి ఉన్నారు. ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన వారిలో ఐఏఎస్ అధికారులు సృజన,శివశంకర్,హరికిరణ్ ఉన్నారు. ఏపీ నుంచి తెలంగాణకు వెళ్లాలని దరఖాస్తు చేసుకున్న ఎస్ఎస్ రావత్,అనంతరాము అభ్యర్థలను డీవోపీటి తోసిపుచ్చింది. వీరిద్దరూ ఏపీలోనే కొనసాగుతారు. ఉమ్మడి రాష్ట్రంలోని ఐఏఎస్,ఐపిఎస్‌లను 2014లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య విభజిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్,వాణీ ప్రసాద్, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ,ఆమ్రపాలి,ప్రశాంతి ఐపిఎస్ అధికారులు అంజనీ కుమార్,సంతోశ్ మెహ్రా,అభిలాష బిస్త్,అభిషేక్ మహంతిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఐఏఎస్ కేడర్‌కు చెందిన అధికారులు అనంతరాము,సృజన గుమ్మళ్ల,ఎస్ఎస్ రావత్, ఎల్.శివశంకర్,సి.హరికిరణ్ ఐపిఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను తెలంగాణకు కేటాయించారు. విభజన తీరుపై అభ్యంతరాలు తెలుపుతూ 2014లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ తర్వాత రంగనాథ్, సంతోష్ మెహ్రా తమ పిటీషన్లను వెనక్కి తీసుకున్నారు. మిగతా పిటీషన్లపై దర్యాప్తు జరిపిన క్యాట్ 2016లో అధికారులకు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. క్యాట్ తీర్పులను సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీవోపీటీ 2017లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. తెలంగాణలోని కీలక శాఖల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందని సీనియర్ ఐఏఎస్‌లను మరి కొద్ది కాలం కొనసాగించేలా ప్రయత్నాలు >>2

## 3 రోజులు వర్ష సూచన




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు14:** రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో సోమవారంనాడు ఉమ్మడి ఆదిలాబాద్,కరీంనగర్,ఖమ్మం, మెదక్, నిజామాబాద్,మహబూబ్‌నగర్,నల్లగొండ,రంగారెడ్డి,హైదరాబాద్‌తో పాటు ములుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.మంగళవారం ఉమ్మడి నిజామాబాద్,ఖమ్మం,నల్లగొండ, వరంగల్, హైదరాబాద్,రంగారెడ్డి,మెదక్,మహబూబ్‌నగర్‌తో పాటు నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. అవర్తనం ప్రభావంతో సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో పలుచోట్ల వర్షం పడింది. కూకట్‌పల్లి, సుచిత్ర,కొంపల్లి,జీడిమెట్ల,బాలానగర్,ఖైరతాబాద్,హైదర్‌నగర్,ఆల్విన్ కాలనీ, ప్రగతినగర్,పటాన్‌చెరు, మేడ్చల్, కృష్ణాపూర్,గండి మైసమ్మ,మల్లంపేట్, దుండిగల్,వికారాబాద్ జిల్లాల్లో తాండూరు, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నెమ్మదిగా సాగింది. మరోవైపు రానున్న మూడు రోజులు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచించింది.

## ఫీజు రీయింబర్స్ చేసేదాకా కాలేజీలు బంద్!

### ప్రభుత్వం స్పందించిన తరువాతనే రీఓపెన్ చేస్తామన్న టిపిడిఎంఎ

### రాష్ట్రంలో వెయ్యికిపైగా ప్రైవేటు డిగ్రీ, పిజి కాలేజీలు




**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కాలేజీల యాజమాన్యాల సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేంత వరకు కాలేజీలను బంద్ చేసే ఉంచుతామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత 35యేళ్లుగా దాదాపు 25వేల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం ప్రైవేటు కాలేజీలను ఏర్పాటు చేసుకొని వాటిని కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు వెయ్యికిపైగా డిగ్రీ, పీజీ కాలేజీలున్నాయని.. వాటిలో 11 లక్షలకిపైగా విద్యార్థులు చదువుకొనసాగిస్తుండగా.. సుమారు 2 లక్షల మందికిపైగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 2021-22లో 20 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుండగా.. 2022-23లో 70 శాతం.. 2023-24 విద్యా సంవత్సరంలో పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. గత 10 నెలలుగా తమ కాలేజీలకి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం సుమారు రూ. 1200 కోట్ల మేరకు టోకెన్లను జారీ చేశారని.. కానీ నిధులను మంజూరు చేయలదన్నారు. భవనాల అద్దెలు చెల్లించలేక, సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకి వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరకక కాలేజీల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. టోకెన్లను ఇచ్చిన రూ. 1200 కోట్లను వెంటనే విడుదల చేసి వ్యవస్థలో భాగస్వాములైన దాదాపు 13 లక్షల మందిని ఆదుకోవాలని ప్రభుత్వానికి సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రతి మంత్రిని కలిశామని, ప్రభుత్వ సలహాదారుని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. దసరా తరువాత కాలేజీలను నిర్వహించలేమని రాష్ట్రంలోని వర్సిటీలరిజిస్ట్రార్లకి, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌కి వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో..కాలేజీలను నిర్వహించలేని విధిలేని పరిస్థితుల్లో కాలేజీలకిప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు నిరవధిక బంద్‌ను కొనసాగించాలని కాలేజీలయాజమాన్యాలుగా నిర్ణయించినట్టు సూర్యానారాయణరెడ్డి, యాదరామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్వరలో దివ్యాంగుల పోస్టులు భర్తీ

### సంక్షేమ నిధుల్లో 5% వారికే..

### ప్రైవేటు ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్లకు యత్నం

### జాబ్ పోర్టల్‌ను ఆవిష్కరించి 10 మందికి నియామకపత్రాలిచ్చిన మంత్రి సీతక్క



సోమవారం హైదరాబాద్‌లో దివ్యాంగురాలికి ఉద్యోగనియామక పత్రం అందజేస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ నిధుల్లో ఐదుశాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ దివ్యాం గుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. అదేవిధంగా మహిళా సంక్షేమ శాఖ డైరక్టరేట్ హెల్ప్‌లైన్‌లో పది మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను మంత్రి సీతక్క అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి అరుణ, వికలాంగుల సహకార కార్పోరేషన్ ఛైర్మన్ వీరయ్య, దివ్యాంగుల వయోవృద్దుల సాధికారత శాఖ జెడి శైలజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఉన్నాయని, శారీరంగా వచ్చే లోపం మనం చేతిలో లేదన్నారు. పోషకాహారంలోపం, ప్రమాదాల వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. అందుకే వాళ్లకి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్‌పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్ జాబ్‌పోర్టల్ రిజిస్టర్ చేసుకుంటేచాలు అని, వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయన్నారు. అందుకోస మే పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. >>2




సోమవారం న్యూఢిల్లీలో సిఐఐ బయో ఎనర్జీ సదస్సులో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# 'క్యాట్'ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

>> చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎపి కేడర్‌కు చెందిన ఐఏఎస్‌లను కొంత కాలం పాటు రాష్ట్రంలోనే పనిచేసేలా వెసులు బాటు కల్పించాలని ఆ లేఖలో కోరనుంది. ఇటీవల కేంద్ర తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రా కేడర్‌కు, అక్కడ పనిచేస్తున్న టిజి కేడరుకు చెందిన సీనియర్ ఐఏఎస్‌లకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తెలంగాణలో కీలక శాఖల్లో పనిచేస్తున్న మొత్తం 11 మంది తక్షణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వారిని తెలంగాణ నుండి రిలీవ్ చేస్తూ కేంద్ర సిబ్బంది శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఉత్తర్వులు ఇచ్చింది. వీరంతా ఈ నెల 16వ తేదీ లోగా ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారులను ఇప్పటికిప్పుడు రిలీవ్ చేస్తే రాష్ట్రంలో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. వీరిలో చాలా మంది రాష్ట్రంలోని వివిధ కీలక విభాగాల్లో ప్రధాన బాధ్యతల్లో ఉండటంతో ఇప్పుడు అర్ధంతరంగా రిలీవ్ చేసినట్లయితే సమస్యలు తలెత్తుతాయని అంటోంది. ఈ విషయాన్నింటిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సర్కార్ నిర్ణయించింది.

# త్వరలో దివ్యాంగుల పోస్టులు భర్తీ

>> సంక్షేమ విధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. త్వరలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని సీతక్క తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు నాలుగు శాతానికి పెంచేందుకు ప్రత్నిస్తున్నామన్నారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగులు ఆఫీసర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే మీ సమస్యలను షేర్ చేయవచ్చునన్నారు. మెసేజ్‌పాస్ చేస్తే చాలు మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను మొదలు పెట్టామని తెలిపారు. అవకాశాలను భట్టి ఏరంగం మీద మక్కువ ఉంటే ఆ రంగాల్లోకి వెళ్లండి, పనిచేయాలన్నారు. ఇది ప్రజాప్రభుత్వం ఖచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరక్టరేట్ కాల్ సెంటర్‌లో దివ్యాంగులకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అపాయింట్‌మెంట్ అందుకున్న వారిలో సుహాసినీ హెల్ప్‌లైన్ అడ్మినిస్ట్రేటర్, లక్ష్మి ఐటి సూపర్‌వైజర్‌తో పాటు ఆపరేటర్లుగా లావణ్య, లలిత, పార్వతమ్మ, మేడి శ్రీకాంత్, నాగలక్ష్మి, రజిత, సుమిత్రలు ఉన్నారు.

వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మబంధువు సీతక్క అన్నారు. ఆన్‌లైన్ జాబ్‌పోర్టల్ దివ్యాంగుల పాలిట వరం అన్నారు. రాష్ట్రంలో ఎంత మంది వికలాంగులు ఉన్నారన్నది డేటా తెలియదు అన్నారు. వారి అర్హత ఏమిటి, ఉపాధి అవకాశాలు గురించి తెలియదన్నారు. అందుకోసమే గతంలో ఎన్నడూ లేని విధంగా దివ్యాంగులకు పరికరాల కోసం రూ.50కోట్ల ప్రజా ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆన్‌లైన్ జాబ్‌పోర్టల్ మనమే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## మూసీ బాధితులు

>> కోర్టు స్టే తెచ్చుకన్నారు. కాగా, గత నెల 27న కొందరు దాఖలు చేసిన పిటీషన్లపై ఈనెల 16న విచారణ జరగనుంది. కాగా, మురికి కూపంతో నిండిపోయిన మూసీ రివర్‌ను ప్రక్షాళన చేసి సుందరీకరించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయిం తీసుకుంది. ఈ మేరకు మూసీ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రాజెక్ట్ చేపట్టనుంది. ఇందులో భాగంగానే మూసీ ప్రాంతంలో అధికారులు సర్వే చేసి... పరివాహక ప్రాంతంలోని ఇండ్లపై మార్కింగ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన బాధితులు తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. అయితే, మూసీ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. మూసీ బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్వయంగా సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క భరోసా కల్పించారు. అయినప్పటికీ మూసీ బాధితుల హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఎవరూ అడ్డొచ్చినా మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.

## అర్థశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

>> ఏస్‌మోగ్లు, సిమోన్ జాన్సన్, జేమ్స్ ఎ.రాబిన్‌సన్ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని స్వీకరించనున్నారు. వైద్య విభాగంలో మొదలైన నోబెల్ బహుమతుల ప్రకటన సోమవారంతో ముగిసింది. గత సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. తర్వాత వరుసగా భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, సాహిత్యం విభాగాల్లో పురస్కారాలను ప్రకటించారు. శుక్రవారం నాడు నోబెల్ శాంతి బహుమతిపై ప్రకటన చేయగా.. తాజాగా అర్థశాస్త్రంలో ముగ్గురు ఆర్థికవేత్తల పేర్లను వెల్లడించారు. డారెన్, సిమోన్.. అమెరికాలో కేంబ్రిడ్జ్‌లోలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందినవారు కాగా.. షికాగో యూనివర్సిటీలో రాబిన్‌సన్ పరిశోధనలు చేస్తున్నారు.

స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును అందచేస్తున్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

# మరిన్ని విభాగాల్లో పెట్టుబడులు పెట్టండి

>> బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కాగా, 2023లో ఫాక్స్‌కాన్ కంపెనీ తెలంగాణకు వచ్చింది. కొంగరకలాన్‌లో 250 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ కంపెనీని ఏర్పాటు చేయాలని ఫాక్స్‌కాన్ నిర్ణయించింది. దాదాపు లక్ష యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పెట్టుబడులు పెట్టబోతున్నట్లు పాక్స్‌కాన్ సీఈవో యంగ్ లియు వెల్లడించారు. తాజాగా సిఎం రేవంత్ ఫాక్స్‌కాన్ సందర్శన అందరి దృష్టిని ఆకర్శించిది. సందర్శన సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ మారుతున్న అవసరాలకు అనుగుణంగా బ్యాటరీ రంగంలోకి కూడా ప్రవేశించాలని ఫాక్స్‌కాన్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఎలక్ట్రిక్, లిథియం, బ్యాటరీల వినియోగం దేశమంతా పెరుగుతున్నదని, ఆ రంగంలో వస్తున్న అవకాశాలను వినియోగించుకుని అనుగుణమైన ప్లాంట్‌లను రాష్ట్రంలో నెలకొల్పాలని కోరారు. ఈ యూనిట్ల స్థాపన కోసం పెట్టుబడులు పెట్టాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ సీఈవో, ఛైర్మన్ సిడ్నీ ల్యూ వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా యూనిట్ నిర్మాణానికి సంబంధించిన కొన్ని ఆపరేషనల్ సమస్యలను ఇద్దరు ఛైర్మన్లు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అక్కడే ఉన్న అధికారులను వివరించి ఆ లోపాలన్నింటిని చక్కదిద్దాలని ఆదేశించారు. ఫిట్ ఏర్పాటు కోనసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కమిట్‌మెంట్ ప్రకారం అన్నింటినీ సమకూరుస్తుందని, ఎలాంటి అనుమానాలు అవసరం లేదని కంపెనీ ప్రతినిధులు, ఛైర్మన్లకు సిఎం నొక్కి చెప్పారు. ఈ పనులకు మాత్రమే కాక పూర్తి స్థాయిలో ఈ యూనిట్ ఫంక్షనింగ్‌లోకి వచ్చిన తర్వాత భవిష్యత్ అవసరాలు, ఆపరేషన్లకు కూడా ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ జయేశ్‌రంజన్, జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 17న సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు14:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 17న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరవ్వనున్నారు. తెలంగాణ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పార్టీ నేత వంశీచందర్‌రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఓటమి గురించి చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే త్వరలో జరగబోయే మహారాష్ట్ర, జార్కండ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం.

# నేడు డిఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులకి కౌన్సెలింగ్

### అనంతరం ఉపాధ్యాయులకి పోస్టింగ్‌లు

### ఒకటి, రెండు రోజుల్లో పాఠశాలల్లో చేరనున్న కొత్త ఉపాధ్యాయులు

### డిఎస్సీ-2024లో 10,006 మంది ఎంపిక

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో కొత్తగా డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యాయులకి నేడు(మంగళవారం) జిల్లాల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. కొన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్‌లలో కౌన్సెలింగ్ నిర్వహించనుండగా.. మరికొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) ఆఫీసుల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. జిల్లాలో ఉన్న టీచర్ పోస్టుల వెకెన్సీలను ఇప్పటికే డీఈవో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రకటించారు. డీఎస్సీ-2024లో ఎంపికైన స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ), పండిట్, వ్యాయామ(పీఈటీ) పోస్టులకి ఎంపికైన వారు కౌన్సెలింగ్‌కి హాజరు కావాలని డీఈవోలు ఎంపికైన అభ్యర్థులకి మెసేజ్‌లు పంపించారు. కౌన్సెలింగ్‌కి హాజరైన వారికి మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలకి పోస్టింగ్ ఇవ్వనున్నారు. కౌన్సెలింగ్‌కి హాజరు కాని వారికి మిగిలిపోయిన ఖాళీలలో పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. పోస్టింగ్‌లు పొందిన కొత్త ఉపాధ్యాయులు ఒకటి, రెండు రోజుల్లో పాఠశాలలకి హాజరయ్యే అవకాశం ఉంది. జిల్లాల్లో సెలెక్టెడ్ అభ్యర్థులు కౌన్సెలింగ్‌లో భాగంగా వారి ర్యాంకుల ఆధారంగా పోస్టింగ్‌లకి ఎంపిక చేయబడతారు. డీఎస్సీ-2024లో11,062 పోస్టులకి పరీక్షలను నిర్వహించగా.. వాటిలో 10006 మందికి నియామకా పత్రాలను అందజేశారు. రాష్ట్రంలో 11,062 పోస్టులకి డీఎస్సీ-2024 నిర్వహించగా.. వాటిలో 1:3 మెరిట్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత 10వేల 6 మంది అభ్యర్థులు 1:1 జాబితాలో ఎంపిక చేశారు. డీఎస్సీ-2024కి ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 9న బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు ఈ నెల 10, 11 తేదిల్లో డీఈవో .. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని డీఈవో ఆఫీసుల్లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్ట్‌ను ఇచ్చారు.




సోమవారం ముంబయిలో అన్నపూర్ణయోజన కార్యక్రమంలో మహారాష్ట్ర సిఎం షిండే తదితరులు

# జెత్వానీ కేసు సిఐడికి బదలీ

### ఎపి డిజిపి ఆదేశాలు జారీ

**విజయవాడ అక్టోబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సంచలనం సృష్టించిన సినీనటి కాదంబరీ జెత్వాని కేసు దర్యాప్తు బాధ్యతలను సీఐడీకి అప్పగిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తుచేశారు. అప్పటి సీఎం కార్యాలయంలో జెత్వానీ అక్రమ అరెస్ట్ కుట్రకు ప్రణాళిక రచించడం సీనియర్ ఐపీఎస్ అధికారుల ప్రమేయం ఉండడంతో దీని వెనుక సూత్రధారులను కనిపెట్టేందుకు లోతైన దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించింది. దీంతో ఈ కేసులకు సంబంధించిన అన్ని దస్త్రాలను సీఐడీకి అప్పగించారని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నిఘా విభాగం అదిపతి సీతారామాంజనేయులు ఆదేశాల మేరకు సినీ నటి కాదంబరీ జెత్వానీపై విజయవాడలో కేసు నమోదుచేశారు. వైకాపా నేతపై జెత్వానీ నమోదుచేసిన కేసు ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేసేందుకే తప్పుడు కేసు పెట్టారు. నాటి విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీలను సీఎంఒకు సీతారామాంజనేయులు పిలిపించి వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌తో కలసి ప్రణాళిక రచించారు. విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కాదంబరి జెత్వానీతో పాటు ఆమె తల్లిఆశా జెత్వానీ తండ్రి నరేంద్రకుమార్ సోదరుడు అంబరీష్‌లపై ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఎఫ్ఐఆర్ నమెదుచేశారు. ఫిబ్రవరి 3న ముంబయిలో కాదంబరి ఆమె తల్లిదండ్రులను ఆరెస్టు చేసి విజయవాడ తెచ్చారు. ఆమె పెట్టిన కేసు విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. ఇది ఆగస్టు 26 న వెలుగుచూసింది. అనంతరం జెత్వానీ విజయవాడ వచ్చి సీపీ రాజశేఖర్‌బాబును కలిశారు. ఈ వ్యవహారంపై ఏసీపీ స్రవంతిరాయ్ విచారణలో పలు కీలక అంశాలు వెలుగుచూశాయి. కేసు నమోదుచేయక ముందే విశాల్ గున్నీ , పలువురు పోలీసు అధికారులు ముంబయి వెళ్లారు. తప్పుడు పత్రాలను సృష్టించి కోర్టునూ తప్పుదారి పట్టించారని తేలింది. దర్యాప్తు ఆధారంగా ఐపీఎస్‌లు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణలను సస్పెండ్ చేశారు. కాదంబరీ ఫిర్యాదు ఆధారంగా గత నెల 14న ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో వైకాపా నేత విద్యాసాగర్ ఐపీఎస్ అధికారులపై కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఈ రెండు కేసులనూ సీఐడీకి బదిలీ చేశారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై వైకాంగ్రెస్ మాజీ ఎంఎల్‌ఏ వంశీ తదితరులపై నమోదైన కేసును సీఐడీకి బదిలీ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 15-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.12.19
పూర్వాభాద్ర రా.10.08
వర్జ్యం : ఉ.6.26-7.51
దు.ఉ.8.29-9.16, 2) రా.10.38-11.25
శుభసమయం : ఉ.10.30-11.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కొత్త విద్యల పట్ల ఆసక్తి చూపుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానంగా వ్యవహరించడం మంచిది, తొందరపాటు తగదు.

**మిథునం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలోచించి చేపట్టడం అన్ని విధాల మంచిది. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం అంతంత మాత్రంగా వుంటుంది. రుణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొవలసి వుంటుంది. అంతర్గత శత్రువులు అధికమై సమస్యలు సృష్టించవచ్చు.

**తుల :** సన్నిహితులు నుండి సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. రెండు, మూడు విధాలుగా డబ్బు అందుతుంది.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ధనలాభాలు.

**మీనం :** దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మోడీతో ఢిల్లీ కొత్త సిఎం భేటీ

>> ప్రధానిని ఢిల్లీ సిఎం కలుసుకున్నట్లు పిఎంఒ ఒక ట్వీట్‌లో ధృవీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియలేదు. ప్రధానితో సమావేశమైనట్లు ఎక్స్ వేదికగా అతిశీ తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇడి కస్టడీలో సాహితీ ఇన్‌ఫ్రా ఎండి

>> మొదట లక్ష్మీ నారాయణను అరెస్టు చేసి రిమాండుకు త రలించింది. అనంతరం కోర్టు అనుమతితో ఐదు రోజుల కస్టడీ విచారణ కోసం సోమవారం నాడు చంచల్ గూడ జైలు నుంచి అదుపులోకి తీసుకుంది. అనంతరం బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి నిందితుడిని తరలించారు. సాహితి ఇన్‌ఫ్రా కేసులో లక్ష్మీనారాయణతో పాటు వున్న నిందితుల వివరాలు, వీరంతా ఎప్పటి నుంచి రి యల్ ఎస్టేట్ రంగంలో వున్నారు...? ఇందులో నిజంగా చేసిన వ్యాపారం ఎంత...? మోసాల చిట్టా ఎంత...? వీరివల్ల మోసపోయిన వారు ఎందరున్నారు...? వీరు అమాయకుల నుంచి దోచుకున్న సొమ్మును ఎక్కడికి తరలించారు...? విదేశాలకు తరలించి వుంటే ఎక్కడ పెట్టుబడులు పెట్టారు...? దీని వెనుక ఇంకా ఎవరైనా వున్నా రా...? రాజకీయ నేతల సహకారం, నేరగాళ్ల సహకారం ఏమైనా వుందా...? అనే కోణంలో ఈడీ విచారించనుంది. ఈ నెల 18వ తేదీ వరకు లక్ష్మీనారాయణను విచా రించనున్న ఈడీ అవసరమైతే కస్టడీని పొడిగించమని కోర్టును కోరనుందని సమాచారం.

## గురుకులాలను కుదించే ప్రయత్నం చేస్తున్న రేవంత్ సర్కార్: బి.వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు14:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకులాలను కుదించే ప్రయత్నం చేస్తున్నారా అనే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని, 1023 గురుకులాలను ఉంచుతున్నావా, ఈడగొడుతున్నావా అనే దానిపై సిఎం స్పష్టత నివ్వాలని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన జీవోలను, డిపిఆర్‌లను చూస్తే గురుకులాలను మెర్జింగ్ చేస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. కెసిఆర్ పెట్టిన వెయ్యి గురుకులాలను కుదించి 119 చేస్తున్నావా లేక అదనంగా పెడుతున్నావా అని స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పెట్టిన గురుకులాల్లో చదివిన పిల్లలకు ఐఐటీ, ఎయిమ్స్‌లలో సీట్లు వచ్చాయని, తెలంగాణలో రెసిడెన్షియల్ లా కాలేజ్‌ను కూడా కెసిఆర్ కట్టించారని చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Bodoland Territorial Council Secretariat, KOKRAJHAR
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 382845
2nd Prize Rs.7000/- 24452
3rd Prize Rs.3500/-
20271 29938 32301 37354 47054
53806 57698 71302 72390 78288
4th Prize Rs.200/-
0040 0275 2226 3095 3717
4068 4275 4297 4750 8263
5th Prize Rs.100/-
0146 0459 1577 1670 4811
5117 7546 7553 9199 9547
6th Prize Rs.50/-
0152 1469 3662 6170 7112 8761
0266 1523 3745 6394 7168 8837
0284 1704 3760 6397 7169 8985
0438 1850 3835 6424 7204 9007
0476 1854 3909 6485 7332 9026
0490 2015 4338 6614 7550 9174
0587 2325 4480 6698 7714 9341
0595 2393 4549 6759 7734 9492
0874 2548 4564 6828 7925 9591
0883 2677 5042 6875 8079 9836
0942 2761 5053 6903 8340 9841
1003 2968 5127 6964 8350 9915
1007 3005 5322 6990 8365 9931
1099 3068 5388 7019 8476 9943
1141 3122 5408 7041 8546 9982
1161 3308 5805 7097 8612
1286 3552 5947 7103 8623

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 304546
2nd Prize Rs.7000/- 29049
3rd Prize Rs.3500/-
06719 08606 12877 33462 38579
42255 51503 83733 87236 89597
4th Prize Rs.200/-
1581 4354 4395 5097 5940
6096 8787 9119 9237 9635
5th Prize Rs.100/-
0721 1087 2072 5021 5042
6474 7596 7962 8161 8801
6th Prize Rs.50/-
0117 1698 3103 4608 6602 8088
0125 1727 3127 4737 6739 8178
0154 1782 3146 4749 6837 8321
0340 1855 3148 4904 6971 8422
0574 1884 3224 5111 6997 8682
0581 2044 3275 5410 7088 8754
0702 2318 3402 5909 7253 8840
1042 2385 3464 5960 7383 8925
1148 2443 3524 5967 7438 8980
1195 2466 3739 6079 7471 8988
1225 2703 3785 6166 7545 9024
1262 2736 3996 6317 7599 9027
1365 2766 4218 6351 7915 9444
1539 2801 4281 6515 7964 9613
1543 2980 4367 6550 7977 9763
1571 3010 4495 6553 8057
1640 3094 4506 6557 8084

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 751970
2nd Prize Rs.7000/- 93710
3rd Prize Rs.3500/-
10586 15357 17536 34092 56562
58118 64353 68760 84704 85081
4th Prize Rs.200/-
0619 1461 1737 3537 6499
6814 7287 8083 8241 8738
5th Prize Rs.100/-
0329 1108 1319 1383 4112
4608 7153 7192 7728 8461
6th Prize Rs.50/-
0278 2279 3853 4989 7009 8655
0593 2336 4033 5016 7127 9046
0938 2520 4102 5040 7173 9089
1010 2917 4189 5097 7309 9112
1069 2951 4192 5210 7320 9117
1148 2971 4290 5216 7373 9128
1266 2976 4313 5247 7417 9142
1364 3042 4369 5305 7686 9256
1481 3051 4384 5586 7802 9351
1625 3188 4400 5624 7878 9505
1891 3199 4403 5822 7979 9539
1956 3415 4445 5934 7982 9596
2037 3425 4486 5948 8025 9691
2077 3461 4523 6049 8218 9933
2098 3498 4854 6071 8433 9937
2150 3704 4979 6227 8481
2193 3841 4987 6243 8646

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 337418
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
22097 25414 33727 45938 62251
65660 67358 70570 93520 96154
4th Prize Rs.200/-
0373 0449 1073 2563 4213
4289 4625 5604 6688 7892
5th Prize Rs.100/-
1096 1566 1999 2812 3197
3669 5271 7299 7440 7557
6th Prize Rs.50/-
0037 1270 2995 4822 6586 8544
0109 1295 3000 4861 6745 8549
0160 1312 3185 5029 6764 8648
0203 1351 3355 5219 6828 8767
0242 1358 3689 5262 6873 8965
0256 1499 3767 5403 6978 9037
0439 1509 3793 5427 7007 9361
0660 1518 3858 5449 7371 9487
0672 1551 3878 5508 7567 9604
0692 1725 4023 5593 7700 9694
0754 1830 4109 5641 7815 9734
0756 2030 4196 5793 7861 9778
0808 2343 4414 5922 7862 9796
0859 2438 4454 6046 8039 9826
1136 2451 4521 6387 8259 9871
1154 2656 4683 6392 8288
1169 2865 4706 6407 8436

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 494930
2nd Prize Rs.7000/- 06886
3rd Prize Rs.3500/-
16112 16374 21981 83539 85906
86976 88707 94435 94448 96996
4th Prize Rs.200/-
0354 1541 2445 5860 6678
7642 7864 8669 9016 9718
5th Prize Rs.100/-
1414 1430 4661 5078 6228
6714 6955 7740 8285 8509
6th Prize Rs.50/-
0051 2056 3530 5516 6738 8515
0297 2102 3601 5517 6929 8685
0434 2319 3994 5547 7272 8941
0483 2643 4067 5605 7360 9044
0527 2697 4084 5656 7444 9060
0625 2773 4096 5658 7495 9084
0731 2949 4287 5831 7804 9256
0922 2979 4766 6003 7824 9339
0960 3034 4794 6061 7843 9399
1009 3037 4866 6199 7931 9450
1154 3044 4869 6236 7939 9507
1163 3123 4986 6394 8009 9577
1244 3139 5039 6422 8051 9706
1419 3151 5353 6435 8075 9792
1617 3169 5428 6548 8348 9997
1769 3450 5460 6615 8370
2027 3456 5506 6622 8421

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 224537
2nd Prize Rs.7000/- 90099
3rd Prize Rs.3500/-
01044 35197 41858 56102 61024
68658 72603 77019 95192 95229
4th Prize Rs.200/-
0713 1131 1263 2188 2936
3457 3673 4314 5292 8815
5th Prize Rs.100/-
0073 0761 0764 1322 2155
2240 2446 3295 8185 9585
6th Prize Rs.50/-
0135 1811 3197 4585 6511 8068
0177 1925 3211 4687 6520 8137
0237 2022 3228 4945 6584 8170
0271 2114 3577 4992 6644 8263
0375 2276 3600 5019 6671 8282
0538 2291 3658 5178 6712 8682
0542 2333 3901 5260 6874 8710
0574 2401 3914 5343 6916 8716
0607 2402 4026 5353 7279 8826
0766 2429 4078 5520 7351 9027
1014 2451 4119 5578 7392 9449
1068 2767 4379 5696 7543 9662
1173 2794 4425 5849 7639 9805
1250 2820 4452 5907 7704 9905
1459 2859 4548 6042 7775 9924
1470 2898 4549 6424 7782
1621 3092 4563 6471 7947

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579785
2nd Prize Rs.7000/- 82208
3rd Prize Rs.3500/-
08930 26821 27386 30368 44978
47277 52219 70127 74790 82913
4th Prize Rs.200/-
1416 4041 4295 4297 4959
6178 7552 7681 7932 9942
5th Prize Rs.100/-
0071 0555 1526 3482 4120
4375 6803 7166 7564 9847
6th Prize Rs.50/-
0054 1801 3206 4384 6238 7947
0174 1815 3277 4899 6239 8084
0233 1875 3332 4932 6604 8234
0259 2035 3441 5049 6613 8253
0433 2048 3492 5110 6641 8344
0447 2097 3696 5253 6900 8358
0575 2381 3743 5302 6962 8503
0655 2393 3752 5418 6964 8588
0659 2510 3817 5421 7103 8870
0898 2614 3818 5463 7265 8913
0949 2708 3853 5690 7276 9097
1222 2759 3875 5795 7333 9196
1248 2889 4067 5796 7538 9272
1439 2927 4148 6029 7733 9377
1450 3077 4151 6086 7850 9724
1507 3091 4192 6112 7852
1745 3177 4246 6162 7945

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 461824
2nd Prize Rs.7000/- 86377
3rd Prize Rs.3500/-
17451 18613 39088 46900 54772
77480 80473 81834 92852 98513
4th Prize Rs.200/-
0051 0668 1307 1548 3170
3265 4017 6283 6983 7762
5th Prize Rs.100/-
0221 0904 1108 1123 1458
1647 2392 5121 6230 6421
6th Prize Rs.50/-
0322 2808 3855 5255 6299 8261
0436 2971 3893 5364 6321 8505
0595 3029 4013 5403 6526 8621
0701 3054 4025 5468 6563 8659
0705 3124 4104 5518 6735 8663
0743 3152 4206 5522 6791 8866
0981 3186 4562 5722 7150 9024
1090 3231 4628 5781 7351 9059
1100 3269 4691 5823 7398 9104
1165 3336 4712 5827 7407 9108
1235 3496 4781 5844 7607 9238
1291 3526 4878 5866 7757 9322
1398 3608 4895 5924 7819 9441
1595 3638 5106 5951 8007 9671
1874 3659 5194 5977 8123 9748
2503 3726 5236 6128 8127
2682 3750 5252 6172 8140

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 976250
2nd Prize Rs.7000/- 81248
3rd Prize Rs.3500/-
13562 20797 47460 53876 66339
79158 80489 82919 95245 97056
4th Prize Rs.200/-
1584 2841 4161 4262 4493
4911 5356 7765 9076 9195
5th Prize Rs.100/-
0192 2019 2358 2706 2975
5138 5295 6917 8581 9639
6th Prize Rs.50/-
0013 1758 3144 5047 6698 7936
0393 1832 3240 5175 6701 8245
0486 1872 3266 5201 6749 8255
0675 2014 3333 5279 6770 8608
0786 2040 3445 5300 6943 8631
0805 2043 3596 5327 7080 8808
0872 2069 3665 5410 7083 8824
0884 2083 3684 5441 7172 8932
0897 2203 3761 5731 7173 8946
0962 2322 4044 5786 7179 9148
1112 2357 4149 5791 7212 9714
1276 2370 4172 5867 7363 9813
1420 2425 4289 5894 7387 9819
1456 2480 4763 5985 7431 9861
1471 2568 4921 6209 7528 9927
1544 2710 4985 6234 7616
1668 3139 5024 6391 7659

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 653109
2nd Prize Rs.7000/- 15927
3rd Prize Rs.3500/-
05686 07169 13415 18857 28557
30236 50827 51154 53115 97124
4th Prize Rs.200/-
1661 1802 2351 4364 5833
7984 8404 8459 9642 9936
5th Prize Rs.100/-
0145 0189 1076 1203 3399
3775 4040 4904 8394 9011
6th Prize Rs.50/-
0030 2119 4478 5647 7318 8937
0283 2215 4568 5705 7345 8999
0297 2256 4750 5781 7427 9071
0302 2269 4831 5963 7437 9158
0346 2459 4895 6331 7608 9165
0742 2632 4909 6356 7866 9221
0856 2849 4964 6412 8159 9261
0923 3093 4986 6417 8258 9275
1122 3199 5030 6472 8363 9327
1210 3437 5117 6475 8477 9365
1249 3724 5141 6842 8490 9518
1418 3889 5149 6857 8568 9622
1683 3934 5306 6886 8710 9695
1866 3954 5362 6887 8781 9788
1999 4122 5412 6962 8790 9813
2006 4283 5511 7030 8904
2101 4423 5628 7031 8920

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 657139
2nd Prize Rs.7000/- 35486
3rd Prize Rs.3500/-
13200 13856 35166 35877 46423
57857 68680 79602 81748 92604
4th Prize Rs.200/-
1047 1895 2183 2217 4645
5749 7030 8791 8950 9070
5th Prize Rs.100/-
0747 0952 3415 4142 4742
4981 5992 6160 7165 7890
6th Prize Rs.50/-
0133 1164 2882 4783 6980 8660
0169 1302 2909 4989 7046 8746
0285 1335 2980 5101 7106 8806
0321 1509 2990 5514 7154 8822
0322 1637 3000 5582 7325 8904
0324 1693 3146 5771 7349 8966
0412 2051 3274 5791 7384 8983
0572 2098 3661 5802 7442 9073
0590 2145 3717 6007 7511 9178
0683 2190 3801 6064 7590 9358
0711 2251 3874 6134 7961 9396
0775 2448 4083 6169 8005 9421
0927 2671 4185 6226 8340 9616
0980 2693 4265 6388 8384 9816
1060 2710 4560 6535 8421 9959
1136 2725 4607 6590 8557
1156 2764 4649 6758 8657

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389206
2nd Prize Rs.7000/- 67295
3rd Prize Rs.3500/-
12961 23508 34501 45681 56230
78273 78451 89379 91173 91394
4th Prize Rs.200/-
2212 2638 4030 5064 5203
5471 5870 8514 8658 8665
5th Prize Rs.100/-
2561 2655 3423 5791 5816
6171 7584 8096 8538 9076
6th Prize Rs.50/-
0034 1243 4134 5211 7194 8747
0502 1254 4135 5279 7261 8841
0503 1459 4141 5590 7410 8858
0508 1527 4314 5636 7503 9036
0592 1554 4369 5660 7619 9064
0645 1582 4392 5673 7657 9100
0763 1635 4611 5703 7707 9156
0797 1891 4612 5730 7750 9195
0845 2132 4640 5811 7883 9197
0913 2170 4681 6138 8136 9200
0916 2451 4698 6223 8154 9243
0984 2520 4808 6367 8155 9597
1039 2704 4839 6943 8224 9823
1086 2842 4971 6948 8244 9901
1166 3222 5006 6979 8463 9973
1189 3246 5052 7001 8649
1211 3476 5070 7170 8709

# రాష్ట్రంలో వక్క సాగుకు ప్రోత్సాహం

## ఎపిలో తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో వక్క సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని వక్క తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వక్క సాగును చేపట్టిన రైతులు లక్షల రూపాయల్లో మంచి ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. ఆ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కామవరపుకోటలో వాణిజ్య పంట వక్క తోటల సాగు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వక్క సాగు చేపట్టిన రైతులతో నేరుగా చర్చించారు. రైతులు అవలంబిస్తున్న సాగు పద్దతులు, మేలైన విధానాలు, వాటి ద్వారా వచ్చే దిగుబడి, తెగుళ్లు, ఎరువులు, మార్కెటింగ్, ఆదాయం, పెట్టుబడుల వివరాలను గూర్చి ఆరాతీశారు. అంతేకాకుండా తెలంగాణ భూముల పరిస్థితి, వాతావరణం, సాగుకు అనుకూల విధానాలు తదితర అంశాలు, సాగుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ పంట సాగుపై వ్యవసాయ నిపుణుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు రైతులు కొబ్బరి, పామాయిల్ తోటలలో అంతర పంటగా వక్కను సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు ఆధునిక సాగు వైపు అడుగులు వేయాని, అధిక ఆదాయం పొందేందుకు ఈ పంటలు ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. వక్క సాగు చేస్తున్న అనేక మంది రైతుల నుండి అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. వక్క సాగు చాలా ఆశాజనకంగా ఉందని అక్కడి రైతులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలియచేశారు. తెలంగాణలోని రైతాంగాన్ని రాజును చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# మంత్రి కొండా సురేఖపై మాజీ మంత్రి కెటిఆర్ పరువునష్టం కేసు

## నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో మొదలైన విచారణ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున కుటుంబంతో ముడిపెడుతూ తనపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మాజీమంత్రి కెటిఆర్ దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ మొదలయింది. ఈ కేసులో పిటిషనర్ కెటిఆర్‌తోపాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, సత్యవతిరాథోడ్, తుల ఉమా, దాసోజు శ్రవణ్ వాంగ్మూలాన్ని ఈ నెల 18న నమోదు చేస్తామని న్యాయమూర్తి తెలిపారు. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేశారు.

# మాజీ ప్రొఫెసర్ సాయిబాబాను సర్కారే హత్య చేసింది

## అర్బన్ నక్సలైట్లను ఏరివేస్తామని అమిత్‌షా ప్రకటించడం గర్హనీయం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** పౌర హక్కుల ఉద్యమకారుడు, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణించలేదని.. ఆయనను సర్కారే హత్య చేసిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషని తేల్చిన న్యాయస్థానం మరి సాయిబాబా అకారణంగా పదేళ్లపాటు జైలులో మగ్గేలా చేసి దోషులు ఎవరో కూడా తేల్చాలని నారాయణ డిమాండ్ చేశారు. సాయిబాబాకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సీపీఐ తరపున లేఖను రాయడంతోపాటు.. సుప్రీంకోర్టులో కేసు కూడా దాఖలు చేయనున్నట్టు నారాయణ వెల్లడించారు. అర్బన్ నక్సలైట్లను ఏరివేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం గర్హనీయమని.. కమ్యూనిజాన్ని ఎవరూ అంతం చేయలేరని నారాయణ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సీపీఐ తరపున రాసిన లేఖను నారాయణ విడుదల చేశారు. 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను పద్దేళ్లపాటు అక్రమంగా నిర్బంధించి, అతిక్రూరంగా హింసించిన కేంద్ర ప్రభుత్వంతోపాటు .. ఆయనకి బెయిల్ కూడా ఇవ్వకుండా పూర్తి పక్షపాత దోరణితో వ్యవహారించిన న్యాయవ్యవస్థ రెండు ముద్దాయిలేనని నారాయణ మండిపడ్డారు. 2026 నాటికి అర్బన్ నక్సలైట్లను ఏరివేయాలని రాష్ట్రాల సీఎంల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచించడాన్ని నారాయణ తీవ్రంగా ఖండించారు. మనుషులను భౌతికంగా చంపగలరేమో కానీ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఎవరూ చంపలేరని.. అది తెలియక పాలకులు మూర్ఖంగా వ్యవహారిస్తున్నారని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి హిట్లర్‌న వల్లనే కమ్యూనిజాన్ని అంతం చేయడం కాలేదని గుర్తు చేశారు. ఇజ్రాయెల్ తరహాలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నక్సలైట్లను గుర్తించి తుదముట్టించాలని సూచించినట్టు తమకు సమాచారం ఉందన్నారు. అమిత్‌షా అనేక హత్య కేసుల్లో ముద్దాయిగా ఉన్నారని.. అమిత్‌షా తనను తాను నిర్ధోషి అని నిరూపించుకోవడానికి ఏకంగా 12 మందిని హత్య చేయించారని నారాయణ మండపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కక్షకట్టిన వారిపై ఉపా చట్టాన్ని ప్రయోగించి.. వారిని ఇబ్బందులకి గురి చేస్తోందని.. ఈ చట్టాన్ని సమీక్షించాల్సిన అవసరముందని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు.

# కేంద్రం నుంచి రూ. 3వేల కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

## ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు టోకరా

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ధాటికి సామాన్యుల నుంచి సంపన్నులే కాదు పటిష్ట వ్యవస్థలున్న ప్రభుత్వ విభాగాలు కూడా విలవిలలాడుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ సంస్థ నుంచి ఒకే నెలలో రెండు దఫాలుగా మూడు వేల కోట్ల రూపాయలను కొట్టేసిన సైబర్ నేరగాళ్ల ఉదంతం ఢిల్లీలో సంచలనం రేపింది. సోమాలియా సంస్థకు చెల్లించాల్సిన నగదును సైబర్ నేరగాళ్లు తెలివిగా కాజేయగా దీనిపై మోసపోయిన ప్రభుత్వ సంస్థ పోలీసులను ఆశ్రయించింది. ఆలస్య ంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. ఉష్ణ మండల దేశాలు సంయుక్తంగా సౌరశక్తి ఉత్పత్తి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులో భారత్ కూడా వుంది. ఇటీవల ప్రధాని మోది ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా సోమాలియాకు చెందిన హేల్ బరైన్ ఎనర్జీ సొల్యూషన్స్ అనే సంస్థకు సౌరశక్తి పలకాలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి మూడు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వుంది. దీనికి సంబంధించిన లావాదేవీలు రెండు దేశాల విభాగాల మధ్య జరుగుతున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు రంగంలో దిగి సోమాలియా దేశానికి సంబంధించిన సంస్థ అసలైన ఈ మెయిల్స్ స్థానంలో నకిలీవి వుంచారు. దీంతో పాటు బ్యాంకుల ఖాతాలను, నగదు చెల్లింపు వివరాలను కూడా మార్చారు. అనంతరం కొత్తగా ఓ అభ్యర్థన లేఖ ద్వారా తమకు రావాల్సిన చెల్లింపులు జరగాలని కోరారు. ఈ లేఖను నిజమని నమ్మిన కేంద్ర ప్రభుత్వ సంస్థ గ్లోబల్ ఔట్రీచ్ బాడీ ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఎ) రెండు దఫాలుగా మూడు వేల కోట్ల రూపాయలను సోమాలియాకు చెందిన హేల్ బరైన్ ఎనర్జీ సొల్యూషన్స్‌కు బదులు సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాలకు చెల్లించింది. దీ ని తరువాత కేంద్ర ప్రభుత్వ సంస్థకు సౌర పలకాలు అందించిన సోమాలియాకు చెందిన హేల్ బరైన్ ఎనర్జీ సొల్యూషన్స్ తమకు రావాల్సిన మూడు వేల కోట్ల రూపాయల కోసం వాకబు చేయగా అసలు విష యం రట్టయ్యింది. దీనిపై ఐఎస్ఐ డైరక్టర్ జనరల్ అజయ్ మాథూర్ విచారణ చేబట్టి సైబర్ నేరగాళ్లు మూడు వేల కోట్ల రూపాయలను కొట్టేసిన విషయమై ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత సెప్టెంబర్ నెల మొదటి, రెండవ వారంలో జరిగిన ఈ మోసంపై అదే నెల 19వ తేదీన గుర్తిం చామని అజయ్ మాథూర్ ప్రధానికి రాసిన లేఖలో తెలిపారు. కాగా సైబర్ నేరగాళ్లు కేంద్ర ప్రభుత్వ సంస్థను మోసం చేసి మూడు వేల కోట్ల రూపాయలను కాజేసిన వైనంపై ఢిల్లీ సైబర్ పోలీసులు విచారణ చేబట్టారు. ఈ గోల్‌మాల్‌లో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల పాత్ర వుందని భావిస్తున్నారు.

# జైలు నుంచే నేర సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న లారెన్స్ బిష్ణోయ్

## విద్యార్థి నాయకుడి నుంచి గ్యాంగ్‌స్టర్‌గా ఎదిగిన వైనం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకు తామే బాధ్యులమని గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా ప్రకటించిన దరిమిలా గుజరాత్‌లోని సబర్మతి జైల్లో వున్న లారెన్స్ నేర సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న తీరు పోలీసులను సైతం ఆశ్చర్య పరుస్తోంది. లారెన్స్ వ్యక్తిగత విషయాల గురించి సోమవారం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతంగా చర్చకు వచ్చింది. ఇతగాడు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిలాంల దత్తరన్ వాలి గ్రామంలో సంపన్న బిష్ణో య్ వర్గంలో జన్మించాడు. ఈ వర్గం ఎక్కువగా రాజస్తాన్, హరియాణా, పంజాబ్‌లో ఎక్కువగా వుంటారు. జింకలు ముఖ్యంగా కృష్ణ జింకలను ఈ వర్గం వారు దైవ సమానంగా చూస్తారు. కృష్ణ జింక కూనలకు ఈ వర్గం మహిళలు తమ పిల్లలకు పాలిచ్చినట్లే పాలిస్తారు. ఇక లారెన్స్ బిష్ణోయ్ 12వ తరగతి వరకు చదివి పంజాబ్ విశ్వవిద్యాలయ పరిధిలోని డిఎవి కాలేజిలె న్యాయ విద్యను అభ్యసించాడు. ఇతను జాతీయ స్థాయి అథ్లెట్ కావడం గమనార్హం. విద్యార్థి సంఘం నాయ కుడుగా వున్న తరుణంలో మరో నాయకుడు గోల్డీ బ్రార్‌తో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు వీరిద్దరు హింసాత్మక కార్యకలాపాల వైపు మళ్లడంతో పోలీసు రికార్డుల్లో కెక్కారు. ఇదే స మయంలో విద్యార్థి సంఘం నాయకులుగా లారెన్స్ బిష్ణోయ్, గోల్డీ బ్రార్‌లు ఎదగడం జరిగాయి. డిఎవి



కాలేజిలో లారెన్స్ బిష్ణోయ్ ప్రియురాలిని ప్రత్యర్థి వర్గం చిన్న పాటి గొడవల కారణంగా సజీవ దహనం చేయడంతో లారెన్స్ పూర్తిగా నేరాల వైపు మళ్లాడు. అయితే 2018లో హీరో సల్మాన్ ఖాన్‌ను చంపేందుకు తన అనుచరు డు సంపత్ నెహ్రాతో కలిసి కుట్ర పన్నడంతో తొలిసారిగా జాతీయ స్థాయిలో మీడియాలో నిలిచాడు. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో అతని సోదరుడు అన్మోల్‌తో పాటు గోల్డీ బ్రార్ సహా పలువురు ముఖ్యులుగా వున్నారు. ఇందులో లారెన్స్ అన్మోల్, గోల్డీ బ్రార్‌లు కెనడా కేంద్రంగా గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాలు సాగిస్తున్నారు. వీరి ముఠాలో ప్రొఫెషనల్ షూటర్లు పెద్ద సంఖ్యలో వున్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఇదే సమయంలో లారెన్స్ బిష్ణోయ్‌కు ఢిల్లీకి చెందిన మరికొన్ని ముఠాల తో తగాదాలు వున్నాయి. పలుమార్లు లారెన్స్‌ను, బ్రార్‌ను హత్య చేసేందుకు ప్రత్యర్థి ముఠాలు దాడులకు దిగాయి. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ గుజరాత్‌లోని సబర్మతి సెంట్రల్ జైల్లో పలు కేసుల్లో నిందితుడుగా వుంటూ విచారణను ఎదుర్కొంటున్నాడు. ఇతనిపై పలు ఉత్తరాది రాష్ట్రాలలో పదుల సంఖ్యలో కేసులున్నాయి. ఈ కేసుల్లో ఇతన్ని ఆయా రాష్ట్రాల కోర్టులకు తీసుకు వెళ్లేందుకు పోలీసులకు తలకు మించిన భారంగా మారుతోంది. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ జైలు నుంచి సినిమా తరహాలో మాఫియా కార్యకలాపాలను నిరాటంకంగా సాగిస్తున్నాడని చెబుతు న్నారు. ఇతని సోదరుడు అన్మోల్, మిత్రుడు గోల్డీ బ్రార్‌లు కెనడాలో వుంటూనే భారత్‌లో మాఫియా కార్యకలాపాలను చక్కబెడుతున్నారు. లారెన్స్ బిష్ణోయ్ జైల్లో భద్రత మధ్య వున్నా అతనికి సెల్‌ఫోన్లు అందుతున్నాయని, దీని ద్వారా అతను తన అనుచరులతో నిరం తరం టచ్‌లో వుంటున్నాడని చెబుతారు. సమాజంలో బాగా పేరున్న వారిని, తమకు వ్యతిరేకంగా వున్న వారిని పథకం ప్రకారం హత్య చేసేందుకు లారెన్స్ జైలు నుంచే వ్యూహం రచిస్తున్నట్లు చెబుతారు. గాయకుడు సిద్దూ మూసేవాల, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖిల హత్యలు ఈ కోవలోకే వస్తాయని చెప్పాలి. ఈ క్ర మంలోనే వ్యాపార వర్గాలతో పాటు బడా రాజకీయ నాయకుల నుంచి ఈ ముఠా కోట్లాది రూపాయలను వసూలు చేస్తోందని పేరుంది. ఢిల్లీలో ఆఫ్ఘన్ వ్యాపారి నాది ర్ షా నుంచి లారెన్స్ బిష్ణోయ్ ముఠా భారీగా డబ్బులు డిమాండ్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో ముంబాయి మాఫియాలో పాగా వేసేందుకు యత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### గ్యాంగ్‌స్టర్ల మధ్య పోరు, పలువురి హత్య

ఇదిలావుండగా లారెన్స్ బిష్ణోయ్ అతని ప్రత్యర్థి ముఠాల మధ్య ఉత్తరాది రాష్ట్రాలలోని పలు నగరాలలో అనేకమార్లు జరిగిన ఆధిపత్య పోరు వల్ల పలువురు నేర గాళ్లు హతమయ్యారు. ఇందులో ముఖ్యమైనది లారెన్స్ అనుచరుడు జస్విందర్‌ను ప్రత్యర్థి వర్గం నాయకుడు జైపాల్ భుల్లర్ వర్గం హత్య చేయడం. లారెన్స్ బిష్ణోయ్ తన కార్యకలాపాలను రాజస్తాన్‌లోని భరత్‌పూర్‌లో విస్తరించేం దుకు జస్విందర్ సహాయం చేశాడు. పంజాబ్‌కు చెందిన ప్రముఖ గాయకుడు సిద్దు మూసేవాల హత్యకు కూడా ఈ గ్యాంగ్‌స్టర్ల గొడవలే కారణం. పంజాబ్‌లో గ్యాంగ్‌స్టర్ల గొడవల గురించి మూసేవాల రూపొందించిన అల్బంలో పలువురి పేర్లు వుండగా దీనికి ప్రతీకారంగా గోల్డీ బ్రార్ ముఠా అతన్ని హత్య చేసింది.

అంతకు ముందు జరిగిన విక్కీ మిదుఖేడా హత్యకు ప్రతీకారంగా మూసేవాలను లారెన్స్, గోల్డీ బ్రార్ ముఠా అనుచరులు కా ల్చి చంపారని పోలీసులు తెలిపారు. కాగా బిష్ణోయ్ గ్యాంగ్ సీమాంతర ఆయుధ స్మగ్లింగ్, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతోందని గుజరాత్ ఏటీఎస్ విచారణలో తేలడం గ మనార్హం. ఇక బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 1998లో కృష్ణ జింకలను వేటాడడం సంచలనం రేపింది. దీనికి సంబంధించి ఆయనపై కేసు నడుస్తోంది.

దీని తరువా త 2018 నుంచి సల్మాన్ ఖాన్‌ను చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్‌స్టర్లు తిరుగుతూనే వున్నారు. ఈ విషయంలో బాలీవుడ్ వర్గాలు చేసిన రాజీ ప్రయత్నాలు ఫలించ లే దు. 2024 ఏప్రిల్‌లో సల్మాన్ ఖాన్ ఇంటిపై బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులకు తెగబడింది. సల్మాన్‌ఖాన్ ఫాంహౌస్‌పై రెక్కీ కూడా నిర్వహించింది.

# 19 నుంచి ఎప్‌సెట్ (బైపిసి) కౌన్సెలింగ్

## 21 నుంచి నుంచి సర్టిఫికెట్‌నవెరిఫికేషన్

## 25 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపునకు సంబంధించిన విద్యార్థుల ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. బీఫార్మసీతో పాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)-2024 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 ఉన్న సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టను న్నారు. ఈ నెల 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభిస్తారు. ఈ నెల 19 నుంచి 22 వరకు ఆన్ లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఈ నెల 21 నుంచి 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యా ర్థులకు వెబ్‌ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉండగా.. రెండు కాలేజీల్లో 51 బయో మెటికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# గ్రూప్-1 మెయిన్స్ హాల్‌టిక్కెట్లు విడుదల

## 20లోపు డౌన్‌లోడ్ చేసుకోవాలి.. 21 నుంచి 27 వరకు పరీక్షలు

## నేడు హైకోర్టులో తీర్పు వెలువడే అవకాశం!

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిర్వహించనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) విడుదల చేసింది. కమిషన్ వెబ్ సైట్‌లో సోమవారం మధ్యాహ్నం నుంచే అందుబాటులో ఉంచింది. ఈ నెల 20 లోపుగా అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కి సంబంధించిన తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ ప్రకటించింది. పరీక్షలను ఈ నెల 21 నుంచి 27 వరకు నిర్వహించడానికి ఇప్పటికే షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. పరీక్షలను మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షకి అర గంట ముందుగానే పరీక్షా కేంద్రంలోకి హాజరు కావల్సి ఉంటుందని మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేసింది.

మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించిన పరీక్షలను రాయాల్సి ఉంటుంది. పరీక్షలకి సంబంధించిన ఏమైనా సాంకేతిక సమస్యలు ఇతర అనుమానాలు ఉంటే 040-23452185, 040-23452186, 040-23452187 నంబర్లలో సంప్రదించాలని కమిషన్ అధికారులు సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేయగా.. జూన్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు.

అందులో 1:50 ప్రకారం ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,382 మందిని మెయిన్స్ పరీక్షలకి ఎంపిక చేశారు. అయితే గ్రూప్-1పై కోర్టులో కేసులు కొనసాగుతుండగా.. వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 14కి తీర్పు రిజర్వు చేయగా.. ఇదే అంశానికి సంబంధించిన మరో రెండు కేసులకి సంబంధించిన వాదనలను కూడా విని నేడు(మంగళవారం) తీర్పును వెలువరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మెయిన్స్ పరీక్షలకి మరో ఐదు రోజులే సమయం ఉండగా.. ఇప్పుడు కోర్టులో కేసు తీర్పు ఉండటంతో అభ్యర్థులు ఆందోలన చెందుతున్నారు. ఇంత టెన్షన్‌లో మెయిన్స్ పరీక్షలకి ఎలా హాజరవుతామని.. వాయిదా వేసి.. తరువాత నిర్వహించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# జిఒ ప్రకారం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలను సవరించాం: టిజిఎస్‌ఆర్టీసీ ఎండి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ విపరీతంగా టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. జీవో ప్రకారం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలను సమరించామనీ, రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రధాన పండుగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళుతుంటారనీ, ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుందని పేర్కొన్నారు. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుందనీ, తిరుగు ప్రయాణంలో రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళుతుంటాయన్నారు. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవచ్చని 2003లో జీవో నం.16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందన్నారు. పండుగ సమయాల్లో మాత్రమే జీవో ప్రకారం స్పెషల్ సర్వీసుల్లో టికెట్ ధరలను సవరించడం జరగుతుందనీ, సాధారణ రోజుల్లో యధావిధిగా టికెట్ ధరలే ఉంటాయని ఈ సందర్భంగా సజ్జనార్ స్పష్టం చేశారు.

# కొరియోగ్రాఫర్ జానీకి బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల కేసులో నిందితుడు, కొరియోగ్రాఫర్, జనసేన నాయకుడు జానీ బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో మరో బిగ్‌షాక్ తగిలింది. సదరు కేసులో జానీకి బెయిల్ ఇచ్చేందుకు రంగారెడ్డి జిల్లా పాక్సో కోర్టు నిరాకరించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ అరెస్టయి ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా జైలులో ఉన్న జానీకి ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఢిల్లీలో జరిగే బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా నేషనల్ అవార్డు అందుకోవాలని, అందుకు బెయిల్ ఇవ్వాలని జానీ పిటిషన్ దాఖలు చేశారు. జానీ విజ్ఞప్తిమేరకు అవార్డు కార్యక్రమానికి హారజయ్యేందుకు న్యాయస్థానం 5రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కావడంతో జానీ నేషనల్ అవార్డును కమిటీ రద్దుచేసింది. దీంతో తిరిగి జానీ జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్న జానీ మరోసారి రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (అక్టోబరు 14 సోమవారం) విచారణ చేపట్టిన న్యాయస్థానం జానీకి బెయిల్ నిరాకరించింది. కేసు విచారణ కీలకదశలో ఉన్న ఈ సమయంలో బెయిల్‌పై వెళితే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని నార్సింగ్ పోలీసులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు జానీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జానీకి మరోసారి నిరాశే ఎదురైంది.

# కొండచరియలపై అప్రమతంగా ఉండాలి

## విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా సిద్ధంకావాలి

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,అక్టోబరు14ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై కొలువైన ఏడుకొండల శ్రీవేంకటే శ్వరస్వామి నెలవైన శేషాచలంకొండల్లోని తిరు మల ఘాట్‌రోడ్లపై కొండచరియలు విరిగిపడ కుండా అన్ని విభాగాలు మరింత అప్రమత్తంగా ఉండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదని ఆదేశించారు. కీలకమైన అగ్ని మాపకశాఖ, ఆరోగ్యశాఖ, విజిలెన్స్ విభాగం, పోలీసు,అటవీశాఖ కీలకమైన విభాగాలు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుచేయాలని నిర్ధేశించారు.కొండచరియలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారితే బలమైన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో తిరుమలలో, ఘాట్‌రోడ్లపై తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి సోమవారం సాయం త్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం నుండి అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. రాగల 48గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులందరూ విపత్తును ఎదు ర్కొనేందుకు సిద్దంగా ఉండాలన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రముఖుల నివాళి

## భౌతికకాయాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించిన కుటుంబసభ్యులు

## మాజీమంత్రి కెటిఆర్‌ను అడ్డుకున్న సాయిబాబా అభిమానులు


**హైదరాబాద్ (మల్కాజిగిరి) అక్టోబరు 14, ప్రభాతవార్త:** మావన హక్కుల ఉద్యమకారుడు, ప్రజాఉద్యమాలకు మార్గదర్శి, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయి బాబా భౌతికకాయాన్ని సోమవారం మౌలాలిలోని ఆయన సోద రుడి నివాసం వద్ద సందర్శనార్థం ఉండగా ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు, పౌరహక్కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అనారోగ్య సమస్యలతో నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారంరాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన వారం రోజుల క్రితం నిమ్స్ ఆస్పత్రిలో చేరగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సోమవారం ఉదయం గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఉంచి నివాళులర్పించారు. అనంతరం మౌలాలి జోహార్‌నగర్‌లోని సాయిబాబా సోదరుడు రాందేవ్ నివాసానికి భౌతికకాయాన్ని తీసుకువచ్చారు. పలు ప్రజాసంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు సోమవారం నివాళులర్పించారు. పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి ప్రొఫెసర్ సాయిబాబా జైలుకు పంపించారని అన్నారు. తప్పుడు కేసుల వల్లనే అతడు చనిపోయాడన్నారు. ప్రజాఉద్యమకారులపై తప్పుడు కేసులుపెట్టి నిర్బంధిస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాసిం పేర్కొ న్నారు. ఆయన భౌతికకాయానికి వారు శ్రద్ధాంజలి ఘటించారు. మావో యిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో 2014లో అరెస్టయిన ఆయనకు 2017లో సెషన్స్ కోర్టు జీవితఖైదు విధించింది. దాదాపు తొమ్మిదేళ్లు ఆయన జైల్లోనే గడిపారు. ఈ యేడాది మార్చిలో బాంబే హైకోర్టు సాయి బాబాను నిర్దోషిగా ప్రకటించి జైలు నుండి విడుదల చేశారు. ప్రొఫెసర్ సాయిబాబాకు వందలాది మంది అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా మృతదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు సతీమణి వసంత, సోదరుడు రాందేవ్‌తోపాటు వందలాది మంది అభిమానులు నాయకులు కన్నీటిపర్యంతమయ్యారు.

### రాజద్రోహం కేసును ఎత్తివేయాలి : మాజీమంత్రి హరీశ్‌రావు

ప్రొఫెసర్ సాయిబాబాపై పెట్టిన రాజ ద్రోహం కేసును తక్షణమే ఎత్తి వేయాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సాయిబాబాకు నివా ళులర్పించిన అనంతరం నాయకులు హరగోపాల్‌తో మాట్లాడారు. ప్రభుత్వం పౌర హక్కుల సంఘం నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మాను కోవాలని అన్నారు. ఆయన మృతి సమాజానికి తీరనిలోటు అన్నారు.

### ప్రొఫెసర్ సాయిబాబాపై తప్పుడు కేసులు : కోదండరాం

ప్రొఫెసర్ సాయిబాబాపై గత ప్రభుత్వాలే తప్పుడు కేసులు పెట్టాయని, ఆయన చనిపోయే వరకు గత ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని కేవలం కక్ష సాధింపుతోనే జైల్లోనే పెట్టారని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.



మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించిన మాజీమంత్రి కెటిఆర్

### మాజీమంత్రి కెటిఆర్‌కు నిరసన

మాజీమంత్రి కెటిఆర్‌కు సాయిబాబా అభిమానులు నిరసన తెలిపారు. గత ప్రభుత్వాల తప్పుడు కేసులు వలన ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారని నిర్బంధించారని కెటిఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. సాయిబాబా అభిమానులు నిరసనలు తెలుపుతుండగానే కెటిఆర్ ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించి వెళ్లిపోయారు.

వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# సర్వేలు తప్పని తేల్చిన ఫలితాలు

**జమ్మూకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి. కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది. జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లు సాధించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఢిల్లీలలో ఈ రెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల ఫలితాల జోస్యాలుచెప్పే వారి సంఖ్య ఈమధ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. ఆధునిక నామకరణంతో 'సర్వే' పేరిట ఈ జాతకాల రాయుళ్లు విజృంభిస్తున్నారు. 'చిక్కావురా మిడతం భొట్లు' మాదిరి ఈ సర్వే రాయుళ్ల ఊహాగానాలు అప్పుడప్పుడు నిజాలుగా మారుతుండటంతో మీడియాలో అనేక కారణాల వల్ల వీరి ప్రాముఖ్యత ఇటీవల కాలంలో పెరిగినమాట వాస్తవం. అంతమాత్రాన అందరి సర్వేలు అలాంటివే అని తప్పు పట్టడం, అందరినీ ఒకే గాట కట్టటం కూడా సమంజసంకాదు. శాస్త్రీయ దృక్పథంతో కొన్ని కొలబద్దలతో బలమైన ఆధారాలతో, జనం నాడిని పట్టేవారు ఇప్పటికీ ఉన్నారు. కానీ వారి లెక్కలు బహుళ ప్రచారాన్ని పొందటం కష్టం. రాజకీయ పార్టీలు ఎప్పుడైతే డబ్బులు ఇచ్చి సర్వేలు చేయించుకోవటంమొదలు పెట్టారో సర్వేల నాణ్యత తగ్గింది. ఓటర్ల నాడి పట్టడం అంత తేలిక కాదని ఎప్పుడూ బయటపడే వాస్తవాన్నే హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు మరొక్కసారి రుజువు చేశాయి. సర్వేల వారి అంచనాలకు భిన్నంగా ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ముఖ్యంగా హర్యానా విషయంలో దాదాపు అన్నిసర్వేలు తప్పు లెక్కలతో తలకిందులయ్యాయి. అందువల్లే సర్వేలముందస్తు ఫలితాలను హర్యానా వాస్తవ ఫలితాలు ఎగతాళి చేసినట్లయింది. హర్యానాలో బిజెపి మూడవసారి ముచ్చటగా అంచనాలను తారుమారు చేస్తూ మళ్లీ అధికారాన్ని చేపట్టింది. 40 నుంచి 48 సీట్లకు 36.5 శాతం నుంచి 39.9 శాతం వరకు ఈసారి పెంచుకోవటంతో జయభేరి గట్టిగానే మ్రోగించినట్లయింది. కాంగ్రెసు అధికారం చేజిక్కించుకోలేకపోయినా ఆరుసీట్లు ఎక్కువ సాధించి ఈసారి ఎన్నికలలో 37కు చేరుకుంది. 39.1 శాతం ఓట్లు పర్సెంటేజీ వారీగా పెంచుకున్నట్లు లెక్క. బిజెపి చాకచక్యంగా నాన్-జాట్ ఓ.బి.సి వారిని వారి నాయకులను దగ్గరకు తీసుకొని మచ్చిక చేసుకొని సీట్లను పెంచుకుంది. పట్టణ ప్రాంతాలలో కూడా ఓ.బి.సి నాన్ జాట్ ఓట్లు గణనీయంగానే పడటం చేతనే అంతటి విజయం సాధ్యమైంది. ఇది రాజకీయ పండితులు ఊహించలేదు. యాంటీ ఇన్‌కంబెన్సీ తోపాటు కాంగ్రెసుపార్టీ ఎగ్రసివ్ కాంపేయనింగ్ ఈసారి బిజెపిని గట్టిగానే దెబ్బతీస్తుందని అందరూ నమ్మి నానా లెక్కలు కట్టారు. కానీ ఓటర్ల లెక్క ఓటర్లదే. పైకి మాత్రం గుంభనగా ఉండ టంతో కాంగ్రెసు పార్టీముఖ్యంగా నాయకుడు రాహుల్‌గాంధీ ప్రచారసరళితో, ప్రియాంక గాంధీ రాక ఇందిరా గాంధీ రాకలా అనుపించటంతో ప్రజలు సభలకు ఎక్కువ సంఖ్యలో రావటంతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతోపాటు హర్యానాలో కూడా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రగాఢంగా నమ్మారు. కానీ నమ్మకాలు వొమ్ముగా మారాయి. విజయం తమదే అనుకొని సంబరాలు చేసుకుంటున్నకాంగ్రెసు కార్యకర్తలు మధ్యంతరంగా ఆపేసి మాడు మొహాలు వేయాల్సివచ్చింది. కాంగ్రెసుపార్టీ పాత అలవాట్లు మానుకొనే టైప్ కాదు. పొరపొచ్చాలు ఏ రాష్ట్రంలోనైనా (అధికారంలో ఉంటే) ఏర్పడకపోతే ఆశ్చర్యపడాలి. ఆర్నెళ్ల తర్వాత పితూరీపర్వం మొదలవుతుంది. కాంగ్రెసులోని 'ఇన్-బిల్ట్' లక్షణం చాలాసహజంగా వందేళ్ల నాటి నుంచీ ఉన్నది. పార్టీలోనే ప్రతిపక్షం, బయట ప్రతిపక్షాలకన్నా బాహాటంగా ఉన్న నాయకుడిని గద్దెదింపే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీకి వంతులు వారీగా నాయకులు వెళ్లి కనపడ్డ చిన్నా, పెద్ద హైకమాండ్ పెద్దలను సామదాన భేద దండం ఉపాయా లతో వశపర్చుకొని మొత్తానికి లక్ష్యం నెరవేర్చుకోవటం! అధి కారంలోకి ఎన్నికల ముందు ప్రచారమప్పుడు రాబోతున్న సంకేతాలు కనపడితే, సి.యం సీటు కోసం ఎత్తులకు పై ఎత్తులు వేసి చివరకు తమను తామే ఓడించుకోవడం! అందుకనే కాంగ్రెసు ఓటమి ప్రజలనేమీ




ఆశ్చర్యపర్చలేదు. ఈ విజయంవల్ల బిజెపి 2024సార్వత్రిక ఎన్నికలలో వెనుకడుగు వేసినట్లు, అధినాయకత్వం ఆకర్షణ తగ్గుమొహం పట్టినట్లు కనిపించిన సంకేతాలు మబ్బుల్లా విడిపోయాయి. మళ్లీ మోడీ ప్రాభవం ముందుకొచ్చినట్లయింది. ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రాల ఎన్నికలముందు ఆయాచితంగా దేవుడు వర మిచ్చినట్లయింది. జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో కాంగ్రెసుకూటమి గెలుపు కన్నులొట్టపోయినా చావు తప్పినట్లయింది. జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు కొన్నివిషయాలను బహిర్గతపర్చాయి. జమ్మూలో బిజెపి ఓటు షేరు 45 శాతం పోయిన ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. అంతేకాదు 29సీట్లు గెలిచి జమ్మూ-కాశ్మీర్‌లో బలమైన పార్టీగా ఏర్పడింది. నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెసు నాయకత్వంలోని కూటమి అంటే రిజర్వుడ్ 'ఇండియా బ్లాక్) షెడ్యూల్డ్ ట్రైబ్ సీట్లలో నాలుగు గెలిచింది. రెబెల్ కాండిడేట్లు కొన్ని సీట్లు గెలవకపోయినట్ల యితే ఇండియా బ్లాక్ 49 సీట్ల కంటే ఎక్కువగానే గెలిచేది. బిజెపి ఎత్తుగడలు అధికారం చేజిక్కించుకోవడానికి పనిచేయ లేదు. బలమైన ప్రతిపక్షం పాత్రనే ప్రజలు బిజెపికి కట్టబెట్టారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్రప్రతిపత్తి సాధించడానికి సి.యం డిజిగ్నేట్ ఉమర్ అబ్దుల్లాసర్వప్రయత్నాలు చేయకతప్పదు. పెద్ద మెజార్టీ సాధించిన కూటమి ప్రజల తోడ్పాటుతోశాంతిని నెలకొల్పే అవకాశం ఈవిధంగా కలిగినట్లయింది. కేంద్రంతో స్నేహం నెరపి కాశ్మీరు ప్రజల కోరికలను తీర్చే ప్రయత్నం కొత్త ప్రభుత్వం చేయకతప్పదు. కేంద్రం కూడా జమ్మూ-కాశ్మీర్ ప్రజల మాండేట్‌ను స్వీకరించి కొత్త ప్రభు త్వం నుంచి పాలన ఇచ్చే విధంగా వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు సహకరించే బాధ్యతను గౌర వించకతప్పదు. బిజెపి, కాంగ్రెసు రెండు జాతీయ పార్టీలకూ ఈ ఎన్నికలు ఒక గుణపాఠం లాంటివి. రాబోయే రాష్ట్రాలఎన్నికలలో ఇప్పటినుంచే బలమైనవ్యూహాలను ఆయుధాలుగా మల్చుకుంటేనే గెలుపు గుర్రాలు ఎక్కే అవకాశం ఉంది. బిజెపి హర్యానాలో సర్వశక్తులు ఒడ్డి గెలుపునుసాధించింది. కాంగ్రెసు గెలవడానికి ఉన్న అన్ని అవకాశాలనూసద్వినియో గపర్చుకోలేకపోయింది. రాహుల్ గాంధీ దాదాపు కాంగ్రెసు పార్టీని రెండు గెలుపులు (కర్ణాటక తెలంగాణాల్లో)సాధించిన తర్వాత అటు తర్వాత వచ్చే ప్రతి ఎన్నికలలోనూ విజయా లను సాధించి కాంగ్రెసుపార్టీ వైభవాన్ని పునఃప్రతిష్టిస్తారని అందరూ అనుకున్నారు. కానీ రాజకీయాలలో ఎన్నికల ముందుపరిస్థితులు ఒక విధంగానూ ప్రచార సమయంలో ఇంకోవిధంగాను ఫలితాలలో మరొకవిధంగాను ఉండటం సర్వసాధారణం. తప్పక గెలుస్తామనుకున్న కాంగ్రెసు హర్యానాలో గణనీయమైన ఫలితాలు సాధించినా, పై మెట్టు దగ్గర బోల్తాపడింది. బిజెపి ఆచితూచి అడుగులువేస్తూ ఓడిపోతుందా అన్న అనుమానాలు కలిగిస్తూ చివరి మెట్టు వరకూ అన్నిప్రయత్నాలు చేస్తూ సులభంగానే పైమెట్టుఎక్కి విజయాన్ని ఖాతాలో వేసుకోగలిగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు స్థూలంగా విశ్లేషిస్తే హర్యానాలో ఓటు షేరు రెండు పార్టీల మధ్య దాదాపు సమానంగానే ఉన్నట్లు అనిపించినా బిజెపి విజయానికి కారణం దక్షిణ, పడమర ప్రాంతాలలో బలంగా పనిచేసి ఓట్లు సాధించడంవల్ల అని అనుకోవచ్చు. కాంగ్రెసు రోహ్‌టక్‌తోపాటు దగ్గరగాఉన్నినియోజకవర్గాలు గెలిచినా బిజెపి ఇతర సీట్లను పెద్ద మెజార్టీలతో సునాయసంగా గెలిచింది. బిజెపి పట్టణాలతో పాటు టౌన్లలో అంటే గుర్‌గాం, ఫరీదాబాద్, పానిపట్, కర్నాల్‌లో మంచి ఫలితాలు సాధించింది. కాంగ్రెసు రాష్ట్రమంతటా చొచ్చుకొని పోయినట్లు కనిపించినా పట్టణప్రాంతాలలో పేలవ ప్రదర్శన ఇచ్చింది. ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలోమంచి ఫలితాలు సాధించినా అలాంటి ఫలితాలను ఇతర ప్రాంతాలలో చూపెట్టలేకపోవటంవల్ల గెలుపుగుర్రాన్ని సి.యంకుర్చీ దగ్గరకు తీసుకొని వెళ్లలేకపోయింది. జమ్మూకాశ్మీర్ ఫలితాలు స్థూలంగా సమీక్షిస్తే 2014 ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉన్నాయి. కాశ్మీర్ లోయప్రాంతాలలో ఇండియా బ్లాక్ ఈసారి పి.డి.పిని ప్రక్కకు నెట్టేసింది. జమ్మూలో మాత్రం బిజెపితన హవాను నిలుపుకొని హిందువులు గణనీయంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ సీట్లుసాధించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మతపరంగా ప్రాంతాల ఓట్లుపడ్డాయా అని అనుకోవచ్చు. కానీ జమ్మూలో ఇండియా బ్లాక్ ఓటు షేర్ బాగానే సాధించింది. బిజెపి కాశ్మీర్‌లో ఓట్ల విషయంలో ఘోరంగా దెబ్బతిన్నది. రాష్ట్రాలలో ముందు జరగబోయే ఎన్నికలలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఢిల్లీలలో ఈరెండు జాతీయ పార్టీలు ఏవిధంగా సత్తా చాటుతాయో వేచిచూడక తప్పదు. ●

## 'కిడ్నీవైద్యం' అందేనా?

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బుసంపాదనలో మంచి,చెడు ఆలోచించడం లేదు. మానవ అవయవాల వ్యాపారం తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. తాజాగా వెలుగు చూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రదారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ముఠా ఈ కిడ్నీవ్యాపారంలో పాలుపంచుకోగా అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్ణాటక ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకవెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. బాధిత యువకుడు ఒకరు ఇటీవల మరణించడంతో అతని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లో ఇలాంటి సంఘటనే చోటు చేసుకొన్నది. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు విశాఖపట్నం వెళుతున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లి శ్రీలంకలోని కొలంబోలో శవమై తేలాడు. కూపి లాగడంతో కిడ్నీ మార్పిడి అపరేషన్ విఫలమై ప్రాణాలు కోల్పోయినట్లు వెలుగుచూసింది. కిడ్నీవ్యాదులు ప్రభలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ నలభై నుండి యాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణకాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుకమిట్లాడుతున్నారు. దాదాపు పది లక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు.. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ మౌలిక వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించలేక పోవడంతో ఎందరో కరోనా రోగులు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో,అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

ఇచ్చింది మర్చిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచుకోవడమే స్నేహం.



మహాత్మాగాంధీ

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### హామీలను నెరవేర్చాలి

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి చాలా రోజులు గడిచినా వారు ఇచ్చిన హామీ మాత్రం అమలుకు నోచుకోలేదు. మాట మార్చేస్తూ తప్పించుకునే ప్రయత్నంచేస్తున్నారు. తెలంగాణలోఅధికారంలోకి వచ్చిన నెలరోజులలోపు నుంచే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మధ్యనే రైతు రుణమాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చారు. కొందరి రైతుల రుణాలను మాఫీ చేశారు. దశలవారీగా రైతులందరి రుణాలు మాఫీ చేసి తీరుతామని అంటున్నారు. దీపం పథకాన్ని మాత్రం దీపావళికి అందిస్తామంటున్నారు. దీంటో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చినట్లు అవుతుంది.

-కె.రాధాకృష్ణ, విశాఖపట్నం

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థ వైపునుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు. ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలామంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది.

-బి. అవినాష్, జనగామ

### పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం

కురుస్తున్న వర్షాలు, దానికితోడు పారిశుధ్య నిర్వహణలో లోపాలు వెరసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చి రోడ్లపై, మురుగు కాలువలలో పడేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు కుళ్లిదుర్వాసన వ్యాప్తి చెందడమే కాక, దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి.

-బి.రాజేష్, నల్గొండ జిల్లా

### మత్తులో యువత

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తి వైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకూఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధాన కారణం. మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-ఎన్.నాగరాజు, హైదరాబాద్

### రైల్వేశాఖలో సిబ్బందిని నియమించాలి

భారతదేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికులతోపాటు రైలు కార్మికులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రమాదాల ఫలితంగా మరణాలు, తీవ్ర గాయాలు, ప్రజా ఆస్తులు విపరీతంగా నష్టపోతాయి. అసలు కారణాన్ని గుర్తించకముందే లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మేనేజర్లు సిగ్నలింగ్ సిబ్బంది మొదలైన వాటితో సహా రైల్వే కార్మికులను బలి చేస్తున్నారు. రైల్వే అధికారులు భద్రతా కేటగిరి కార్మికులపై తీవ్ర ఒత్తిడి రైల్వే ప్రమాదాలకు ప్రధాన కారణం అని తెలుస్తుంది. పని ఒత్తిడిని తగ్గించేందుకు రైల్వేలలో భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న అన్ని స్థానాలను భర్తీ చేయాలి.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఆరోగ్య కేంద్రాలను విస్తరించాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మన రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నవి. యేటా రిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శి వారి కృషి, సంఘం ప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి.

-ఎమ్. రామకృష్ణ, విశాఖపట్నం

# ఉన్నత విద్యతోనే అవినీతిరహిత సమాజం సాధ్యం

బి.మధుపాలి

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా అవినీతి రహిత సమాజ స్థాపన దాదాపు అసాధ్యంగా కనపడుతున్నది నేటి ప్రజాస్వామ్యంలో. ఎందుకంటే ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యలకు రాజకీయ అధికారం దాదాపు అందని ద్రాక్షగా మారిపోయింది. కేవలం అంగ,అర్థ బలంఉంటే చాలు మరే కనీస అర్హత లేకపోయినా అధిక శాతం అంటే మెజార్టీ వ్యక్తులు నేటి ప్రజాస్వామ్యంలో రాజకీయ పదవులు పొందుతుండటం, అందలం ఎక్కుతుండటం అత్యంత దురదృష్టకరం. దీంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా తమ ఇష్టం వచ్చినట్లుగా అధికారం చెలాయిస్తూ కేవలం కోట్లాది రూపాయలు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు కేవలం తమ అధికారాన్ని ఆసరాగా చేసుకొని. అయితే ఇప్పటికీ రాజకీయాలలో కొద్దో గొప్పో ప్రజలకు మేలు చేసే నాయకులు ఉన్న అలాంటి వారిని మనం వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. అంతే తప్ప సామాన్య ప్రజలకు ఒక స్ఫూర్తిదాయకమైన పాలనను అందించడంలో, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో మాత్రం ఇప్పటి నాయకులు దాదాపుగా వైఫల్యం చెందుతూనే ఉన్నారు అనే మాట అక్షర సత్యం. ఇలాంటి సంకట, క్లిష్ట పరిస్థితుల్లో సామాన్య ప్రజలు నాయకులు సమకూర్చే డబ్బుకు, మందుకు, విందులకు లొంగిపోకుండా అత్యంత వివేకంగా వ్యవహరించి తమ విలువైన ఓటు అనే వజ్రాయుధంతో ఉన్నత చదువులు చదువుకున్న సామాన్యలకు రాజకీయ అధికారం కట్టబెడితేనే అవినీతి రహిత సమాజం ఈ ప్రజాస్వామ్యంలో సాధ్యం అవుతుంది. పైగా ఇలాంటి సామాన్యులు రాజకీయంగా ఉన్నతస్థానం అధిరోహిస్తేనే ప్రజలు తమకు కావలసిన కనీస సౌకర్యాలు పొంది తమ జీవితాలను ఎలాంటి ఒడిదుడుకులు, ఆటుపోట్లు లేకుండా గడపగలుగుతారు. ఎందుకంటే ఉన్నత చదువులు చదివిన సామాన్యలకు ఎలాగో సామాన్య నిరుపేద ప్రజల దయనీయ పరిస్థితులు, గగన కుసుమంగా మారిన వారి బతుకుతెరువు వారికి ఎరుకనే కాబట్టి వారు సరైన న్యాయం సామాన్య ప్రజలకు చేయగలుగుతారు అనేది జగమెరిగిన సత్యం. ఇలా ఏ విధంగా చూసినా పూర్తిగా స్వార్థం, బంధుప్రీతి, అవినీతి వంటి అవలక్షణాలతో కుళ్ల పట్టిపోయిన నేటి రాజకీయ రంగాన్ని ప్రక్షాళన ఒక్క ఉన్నత చదువులు చదివిన సామాన్యులకే సాధ్యం అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఇప్పటికైనా ప్రజలు, ఓటరు మహాశయులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోని, అత్యంత చైతన్యంతో, వివేకంతో వ్యవహరించి ఉన్నత చదువులు, చదువుకున్న సామాన్యలకు అధికారాన్ని కట్టబెడితే మనం కోరుకుంటున్న, కలలుకంటున్న రామరాజ్య స్థాపన, అత్యంత నీతివంతమైన, న్యాయబద్ధమైన పాలన మన కళ్లముందు సాక్షాత్కరిస్తుంది అనే మాట వాస్తవదూరం కాదు. పైగా ఇందులో ఎలాంటి సందేహానికి కూడా తావులేదు. ఏమైనా అలాంటి గొప్పరోజులు మన ప్రజానీకానికి రావాలని, మంచి స్ఫూర్తివంతమైన, నిస్వార్థమైన సుపరిపాలన అందించే నాయకులు పుట్టుకు రావాలని మనసా, వాచ,కర్మణా సహృదయ పూర్వకంగా మనమంతా ముక్తసరిగా ఒకేమాట, ఒకేబాటగా కోరుకుందాం. చదువుకున్న యువతకు రాజకీయ అధికారం కట్టబెట్టడమే ప్రజలందరి ప్రధాన ఎజెండా కావాలి. ●

# పోషకాహార లోపాలను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

మనం ఎప్పుడు ఎక్కడ చూసినాకూడా నాసిరకం పదార్థాలు, వస్తువులు కనిపిస్తున్నాయి. తినే పదార్థాలను కూడా కల్తీ చేస్తున్నారు. నాణ్యమైన, మేలు రకాలైనటువంటి పదార్థాలు కానీ, వంగడాలు కానీ మనకు బయ ట దొరకటం లేదు. పండించే పంట లలో కూడా దేశవాళి కంటే హైబ్రిడ్ రకాలను పండిస్తున్నారు. ఎక్కువ దిగుబడి కోసం అనేక పెస్టిసైడ్స్‌ను పిచికారి చేస్తున్నారు. వీటిని తీసుకోవటం ద్వారా కూడా పిల్లలనుండి మొదలుకొని పెద్దల వరకు అనేక పోషకాహార లోపాలు కనిపిస్తున్నాయి. మనం పండించే పంటలు, పదార్థాలను తీసుకోవటం తగ్గించిన మాట అటుఉంచితే ఫాస్ట్‌ఫుడ్ పదార్థాలకు,బయట హోటల్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో దొరికే పదార్థాలకు అలవాటు పడి ఎటువంటి పోషక విలువలు లేనటువంటి పదార్థాలను మనం రోజువారి జీవితంలో తింటున్నాం. మనం తినటమే గాక పిల్లలకు కూడా వాటినే అలవాటు చేస్తున్నాం. దీనిద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పిల్లల పెరుగుదల అంతర్జాతీయంగా జనాభాలో పోషకాహారస్థితి,ఆరోగ్యానికి ముఖ్యమైన సూచికగా గుర్తించబడింది. తక్కువ ఎత్తు ఉన్న పిల్లల శాతం అనగా తక్కువ వయస్సుగల వారు పుట్టినప్పటి నుండి, పుట్టుకకు ముందు కూడా పోషకాహార లోపం, అంటువ్యాధుల సంచిత ప్రభావాలను ప్రతిబింబిస్తుంది. అందువల్ల ఈకొలత పేద పర్యావరణ పరిస్థితులకు సూచనగా లేదా పిల్లల ఎదుగుదల సంభావ్యత దీర్ఘకాలిక పరిమితిగా అర్థంచేసుకోవచ్చు. వయస్సుకు తగ్గ బరువులేని పిల్లల శాతం ఎక్కువగా వుంది. ఇది తీవ్రమైన బరువు తగ్గటం, కుంగిపోవటం వంటి వాటిని సూచిస్తుంది. అందువల్ల, తక్కువ బరువు అనేది ఒక మిశ్రమ సూచిక, దానిని అర్థం చేసుకోవటం కష్టం. తల్లిదండ్రులు తమ వంతుకృషి చేసినప్పటికీ, పిల్లలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పోషకాహార లోపాలతో బాధపడుతున్నారు. చాలామంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. పేదవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పోషకాహారం అందకపోవటమేనని నిపుణులు భావిస్తున్నారు. వలసలు ఈ సరిస్థితికి ఒక ముఖ్యకారణం అని అభిప్రాయపడుతున్నారు. పిల్లలలో పోష కాహార లోపం వారి మొత్తం అభివృద్ధి, ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. ఆహారం నుండి అవసరమైన ప్రాథమిక పోషకాలను శరీరం గ్రహించలేనప్పుడు ఇవి సంభవి స్తాయి. ఇది శారీరక ఎదుగుదల, మానసిక అభివృద్ధిలో అసాధారణతలకు దారితీయవచ్చు. కొంతమంది పిల్లలు పోషకాహార లోపాలు వున్నాకూడా సాధారణంగా కనిపిస్తారు. తల్లిదండ్రులు వారిని గుర్తించటం కష్టం. లక్షణాల గురించి మనకు తెలియకపోతే పిల్లలకు పోషకాహార లోపాలున్నాయో లేదో నిర్ధారించటం సులభం కాదు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత సాధారణ, నిర్లక్ష్యం చేయబడిన వైద్య సమస్యలలో ఇది ఒకటి. శరీరంలో తగినంత అవసరమైన ఖనిజాలు, విటమిన్లు, ఇతర సేంద్రియ మూలకాలులేని కారణంగా ఇటువంటి వ్యాధులు సంభవిస్తాయి. అంతేకాకుండా, ఆరోగ్యకరమైన ఆహారం కొరత, ఆహార వినియో గంపై సరైన అవగాహన లేనప్పుడు శరీరంలోని కొన్ని భాగాలు కూడా లోపానికి గురికావచ్చు. విటమిన్ డి, విట మిన్ బి9, విటమిన్ బి12 లోపాలను కలిగి ఉన్నప్పుడు కొన్ని వ్యాధులు సంభవిస్తాయి. బలహీనమైన ఆహారం లేదా తక్కువ పోషకాహారం తీసుకోవటం గుండె సమస్యలకు దారి తీస్తుంది. అదనంగా, అధిక వినియోగం వాపును ప్రేరేపిస్తుంది. ఇది స్ట్రోక్ వంటి గుండె జబ్బులకు దారితీస్తుంది. పోషకాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచటంలో, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపటంలో సహాయపడతాయి. అనేక వ్యాధులతో సతమతమవుతున్న వేళ ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. ఇది వైద్యఖర్చులు, ఆరోగ్యసమస్యలు, ఇతర వైద్యఅత్యవసర పరిస్థితుల కారణంగా ఉత్పన్నమయ్యే ఖర్చులను కవర్ చేస్తుంది. కాబట్టి భారీఖర్చులను భరించాల్సిన అవసరం లేదు. పోషకాహారలోపం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, ప్రధానంగా గుండె జబ్బులు, స్ట్రోక్, మధుమేహం, మస్క్యులో స్కెలిటల్ డిజార్డర్స్, ముఖ్యంగా ఆస్టియో ఆర్థరైటిస్, ఎండోమెట్రియం, రొమ్ము, పెద్దప్రేగు క్యాన్సర్. తక్కువబరువు ఉన్న పిల్లలలో మరణాల ప్రమాదం పెరుగుతుంది. తీవ్రమైన తక్కువ బరువు ఉన్న పిల్లలలో ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. పోషకాహార లోపమును నివారించేందుకు పోషకాహారాన్ని మెరుగుపరచటం, ఆరోగ్య సంరక్షణను మెరుగు పరచటం, పోషకాహార విద్య, పునరుత్పత్తి వయసులోని మహిళలు, కౌమార బాలికల పౌష్టికతను మెరుగుపరచేందుకు అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. జబ్బుపడ్డప్పుడు కాని కోలుకున్నాక పిల్లలకు ఆహారమివ్వటం, చిన్న పిల్లలకు అనగా 2 సంవత్సరాల వయసున్న పిల్లలకు సూక్ష్మ పోషకాల పోషకాహార లోపము లోటును భర్తీ చేయాలి. వ్యక్తులు, సమాజం, ప్రభుత్వాల మద్దతు, చొరవ దీని నివారణకు అవసరము. పోషకాహార లోపమును నివారించేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిలలో జాతీయ స్థాయి నుండి గ్రామస్థాయి వరకూ వివిధ పథకాల ప్రణాళికలు, అమలు దీనికి అవసరం. సాధారణ ఆహార పదార్థాల పోషకాహార నాణ్యత, ముఖ్యంగా స్థానికంగా లభించే తక్కువ ధర ఆహార పదార్థాలు. పిల్లలకు తల్లి పాలివ్వటం, అనుబంధ ఆహారాన్నివ్వటం ప్రాముఖ్యత, తీసుకునే మొత్తం ఆహారపు మాంసకృత్తుల విలువను పెంచేందుకుగాను సరియైన పరి మాణాల్లో పాలు, గుడ్లు, మాంసం, ధాన్యాలను కలపాల్సిన అవసరం ఉంటుంది. జబ్బు పడ్డప్పుడు పిల్లలకు, పెద్దలకు ఆహారాన్నిఇవ్వాల్సిన ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు వివిధ ఆహారపదార్థాల ద్వారా క్యాలరీలు, మంసకృత్తులు, సూక్ష్మపోషకాలైన ఐరన్, విటమిన్ ఎ, జింకు మొదలైన వంటి వాటిని తీసుకోవటం ద్వారా లోటు భర్తీ చెయ్యవచ్చు. తద్వారా గర్భిణీ స్త్రీలు, శిశువులు, చిన్నపిల్లలను పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు. అవసరమైన సూక్ష్మపోషకాలు ఆహార పదార్థాల ద్వారా లభించనట్లయితే వైద్యుల సలహామేరకు కొన్ని మందులు ఉపయోగించి ఆ లోటును భర్తీచెయ్యాలి. విటమిన్-ఎ లోపము ఉన్న ప్రదేశాలలో పెచ్చు మోతాదు విటమిన్-ఎ బిళ్లలను ప్రసవమైన వెంటనే, ప్రసవమైన ఎనిమిది వారాల లోపు తీసుకోవాలి. చనుబాలలోని విటమిన్-ఎసారం పెరుగుతుంది. తల్లీపిల్లలను వ్యాధిగ్రస్తులు కాకుండా సహాయపడుతుంది. జబ్బుపడ్డప్పుడు పిల్లలకు చాలినంత పోషకాహారం అందించాలి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మహిళల సంక్షేమం, పిల్లల సంక్షేమం పిల్లలకు ప్రతిరోజు పాలు, గుడ్లతో పాటు మరిన్ని పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. అయినప్పటికి అక్కడక్కడ పోషకాహార లోపాలు మనకు కనిపిస్తున్నాయి. వాటిని కూడా అధిగమించటానికి ప్రయత్నం చేయాలి. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం!

## ర్యాలీ సమీపంలో ఓ వ్యక్తి గన్‌లతో సంచారం!



**వాషింగ్టన్, అక్టోబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచరం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్‌గా గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌కు గాని, ర్యాలీకి హాజరైనవారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీపాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హైకెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. రివర్‌సైడ్ కౌంటీ షరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్‌లైసెన్స్ సైతం ఉండటంతో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏరాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు.

తాను ట్రంప్‌కు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకుని బట్లర్ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో పోలీసులు దాడిచేసి బలవంతాన తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది.

వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటు చేసుకుంది. ఫెన్సింగ్‌నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



నడియాలో దసరా వేడుకల ముగింపు సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

## చంద్రయాన్-3తో ఐఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డు అందుకున్న సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 14 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అత్యుత్తమ సేవలలో ఒకటైన ఐఎఫ్ వరల్డ్ స్పేస్ అవార్డును భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు, డిఓఎస్ సెక్రటరి డాక్టర్ ఎస్.సోమనాథ్ సోమవారం అందుకున్నారు. ఈ ప్రిస్టేజియస్ అవార్డుకు ఆయన చంద్రయాన్-3 సాధించిన విజయంతో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న సోమనాథ్ ఇక తన పూర్తి దృష్టి చంద్రయాన్-4పైనే ఉందని పేర్కొన్నారు. చంద్రయాన్-1 నుంచి మూడు ప్రాజెక్టులకు ఎంతోమంది ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఇతర సంస్థల వారుకూడా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను దేశంలోని వివిధ అంతరిక్ష పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు, సీనియర్ ఇస్రో అధికారులు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఉద్యోగులు అభినందించారు.

## ఇజ్రాయెల్ స్థావరంపై హెజ్‌బొల్లా భీకర దాడులు

### ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి మృతి!



**జెరూసలేం, అక్టోబరు 14:** ఇజ్రాయెల్‌లోని బిన్యమిన ప్రాంతంలోని సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవరహిత విమానాలు దాడిచేశాయి. ఈఘటనలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందగా.. దాదాపు 67 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో ఐడిఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి మృత్యువాత పడినట్లు తొలుత ఇంటర్నెట్‌లో ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె కూడా దీనిని ప్రస్తావించడంతో ఈ ప్రచారం తీవ్రమైంది. వెరిఫైడ్ ఎక్స్ ఖాతాల్లో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలేం పోస్టు ఓ కథనం ప్రచురించింది.

దాడి జరిగిన ప్రదేశం ఐడిఎఫ్ గోలాన్ బ్రిగేడ్‌కు చెందిన శిక్షణ శిబిరంలోని మెస్‌గా తెలుస్తోంది. డ్రోన్ల దండు ఏకకాలంలో విరుచుపడటంతో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు నిర్వీర్యమైపోయినట్లు సమాచారం. దీనిపై ఐడిఎఫ్ ప్రతినిధి హగారీ స్పందిస్తూ.. తమకు ఈ యుద్ధంపై పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. దాడి చేసిన మానవరహిత విమానం తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఎలా తప్పించుకుందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి. హెజ్‌బొల్లా అమ్ములపొదిలోని మిర్సాద్-1 రకం డ్రోన్లుగా వెల్లడించారు.

ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో దాదాపు 40 కిలోల పేలుడు పదార్థాలను అమర్చవచ్చని తెలిపారు. ఇది దాదాపు 3,000 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. ఇది ఇరాన్‌కు చెందిన సూసైడ్ డ్రోన్ మొహాజిర్-2 శ్రేణికి చెందినది. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్ కూడా ఇదే. దీనిని 2002 నుంచి హెజ్‌బొల్లా వినియోగిస్తోంది. హెజ్‌బొల్లా భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి ఈ డ్రోన్లను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఇది తప్పించుకోవడం ఇదే తొలిసారి అని టెల్‌అవీవ్ సైనిక నిపుణలు వెల్లడించారు.

## మహారాష్ట్రలో పెరుగుతున్న అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం

### శివసేన నేత సంజయ్ రౌత్



**ముంబయి, అక్టోబరు14:** ఎన్సీపి సీనియర్ నేత, సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీ హత్య నేపథ్యంలో శివసేన నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత మహాయుతి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో గ్యాంగ్‌వార్‌లు, అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం పెరుగుతోందని దుయ్యబట్టారు. ఈకుట్రలు గుజరాత్‌లో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల గుజరాత్‌లో రూ,5,000కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమైన విషయం గురించి ప్రస్తావిస్తూ అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయంటే ఇంకా దేశంలో ఏ స్థాయిలో డ్రగ్స్ పంపిణీ అయ్యుంటాయో అని అనుమానం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి గుజరాత్‌కు చెందిన అండర్‌వరల్డ్ డాన్‌ల మద్దతు ఉందని సంజయ్‌రౌత్ ఆరోపించారు. నిజంగా వారితో ఎటువంటి సంబంధాలు లేకపోతే సిద్ధిఖీ హత్యకు కుట్ర పన్నిన వారికి శిక్ష విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు సవాలు విసిరారు. బద్లాపూర్ లైంగిక వేధింపుల కేసులో చర్య తీసుకున్న తర్వాత షిండే తనను తాను సింహమని ప్రకటించుకున్నారు. అదే నిజమైతే, ఆయనకు ధైర్యముంటే సిద్ధిఖీ హత్యకు కుట్రపన్నిన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి అని రౌత్ అన్నారు. ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ తన కుమారుడి కార్యాలయం ముందు టపాసులు కాలుస్తున్న సమయంలో హర్యానాకు చెందిన గుర్మయిల్ బల్జీత్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్‌రాజేష్ కశ్యప్ అనే యువకులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో కన్నుమూశారు.

ఈ కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన కర్నైల్‌సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారమని పేర్కొన్నారు. అనంతరం సిద్ధిఖీని హత్య చేసింది తామే అని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ హత్య నేపథ్యంలో రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై సిఎం ఏక్‌నాథ్‌షిండే స్పందించారు. హత్యకు పాల్పడింది బిష్ణోయ్ గ్యాంగ్ అయినా, మరే ఇతర అండర్ వరల్డ్ సంస్థ అయినా తమ నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## భారత్, కెనడా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు

### దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిచిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** భారత్, కెనడాల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. కెనడాలో గత ఏడాది జరిగిన ఖలిస్తాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన అనుమానితుల జాబితాలో భారత దౌత్యవేత్తతో పాటు ఇతర దౌత్యవేత్తల పేర్లను కెనడా చేర్చడంపై న్యూఢిల్లీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీనికి నిరసరగా కెనడాలో భారత రాయబారి సంజయ్ కుమార్ వర్మతో పాటు ఇతర దౌత్య సిబ్బందిని వెంటనే వెనక్కు రావాలని కేంద్రం సోమవారం రాత్రి ఆదేశించింది. కెనడా సర్కారు వైఖరిని తీవ్రంగా ఖండించడంతో పాటు ఆ దేశంలో వున్న తమ రాయబారులను వెనక్కు పిలిపిస్తున్న లేఖను ఢిల్లీలోని కెనడా రాయబార కార్యాలయానికి అందించింది.

కెనడాలో ఏడాది క్రితం జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య ఉదంతాన్ని అక్కడి ట్రూడో సర్కారు తనకు అనుకూలంగా సొమ్ము చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు మరింత పెంచింది. ఈ హత్య కేసులో భారత అనుకూల శక్తుల ప్రమేయం వుందని మొదటి నుంచి ఆరోపించిన కెనడా తాజాగా మరో అడుగు ముందుకు వేసి ఇందులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను దర్యాప్తులో భాగంగా పర్సన్ ఇంట్రెస్ట్‌లుగా పేర్కొంది. ఈ మేరకు కెనడా సర్కారు ఆ దేశంలోని భారత విదేశాంగ శాఖ కార్యాలయానికి సమాచారం పంపింది. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం ఈ ఘటన వెలుగు చూడగా దీనిపై న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇది పూర్తి అసంబద్ధమైనదని పేర్కొంది. ఓటు బ్యాంకు రాజకీయాలతో నడిచే జస్టిన్ ట్రూడో సర్కారు అజెండాకు ఇది అనుకూలంగా వుందని మండి పడింది. కెనడా చర్యతో ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా ఇతక దౌత్యవేత్తల పేరును అనుమానితుల జాబితాలో చేర్చినట్లయ్యిందని, ఇది ఎంత మాత్రం సరైంది కాదని కేంద్రం మండి పడింది. నిజ్జర్ హత్య తరువాత 2023లో ట్రూడో సర్కారు ఈ ఆరోపణలు చేయగా దీనిని భారత్ వెంటనే ఖండించింది. దీనికి సంబంధించిన ఆధారాలు ఇవ్వాలని భారత్ కోరగా ట్రూడో సర్కారు వీటిని ఇవ్వడంలో విఫలమయ్యింది. తాజాగా కెనడా మరోసారి ఇదేఅంశంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పాటు భారత దౌత్య ప్రధానఅధికారి, ఇతర సిబ్బందిని అనుమానితుగా పేర్కొనడంతో భారత్ కెనడా సంబంధాలు మరోసారి ముదిరాయని చెప్పాలి. కెనడా తాజాగాతీసుకున్న నిర్ణయంతో ఆదేశంలో వున్న భారత రాయబార అధికారి సంజయ్ కుమార్‌వర్మ సహా ఇతర సిబ్బందిని వెంటనే కెనడా వదిలి వెనక్కు రావాలని ఆదేశం చింది. కేంద్రంఆదేశాలతో వారంతా హుటా హుటిన ఢిల్లీకి బయలుదేరారని సమాచారం.

## ముంబయిలో ప్రవేశించే లైట్‌మోటార్ వాహనాలకు ఇకపై 'నో' టోల్‌ఫీజ్..



**ముంబయి, అక్టోబర్ 14:** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయి నగరంలోకి ప్రవేశించే టోల్‌ప్లాజాలవద్ద లైట్ మోటార్ వాహనాలకు ఇకపై టోల్‌ఫీజు వసూలుచేయబోమని ప్రకటించింది. కార్లు, ఎస్‌యువిలకు మాత్రమే ఈ నిర్ణయం వర్తిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఇది అమల్లోకి రానుంది. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. థానే నుంచి శాసనసభకు ప్రాతినిథ్యం వహిస్తున్న షిండే గతంలో చాలాసార్లు టోల్ వసూళ్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వానికి ఇదే చివరి మంత్రివర్గ సమావేశం. ఇక మహారాష్ట్రస్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ఈ మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కన్నుమూసిన రతన్‌టాటా గౌరవార్థం ఈ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారు. 'రతన్ టాటా స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ'గా దీనిని మార్చారు. తాజా నిర్ణయంతో వాహదారులకు అయిదు టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుముల నుంచి విముక్తి లభించనుంది. దహిసర్, ములుంద్, వాషి, ఐరోలి, తిన్హంత్ నాకాల్లో కార్లు, ఎస్‌యువిలు ఎలాంటిరుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ ప్రస్తుతం టోల్‌ఫీజుగా రూ. 45 వసూలు చేస్తున్నారు. ముంబయి నగరంలోకి చిన్న వాహనాలతో ప్రవేశించే రోజువారీ ప్రయాణికులకు ఇది ఊరట కలిగించే నిర్ణయమని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం టోల్ రుసుములు తొలగిస్తూ తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు మండిపడ్డాయి. ఎన్నిలకు ముందు ఇది పొలిటికల్ స్టంట్ అంటూ విమర్శించాయి.

మహారాష్ట్రలో ఎన్సీపినేత బాబా సిద్ధిఖీ హత్య ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని శివసేన నేత ప్రియాంక చతుర్వేది ఆరోపించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘంఈ వారం ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

నవంబర్ రెండులేదా మూడో వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటితోపాటు వివిధ రాష్ట్రాల్లోని 45 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజవర్గాల్లో ఉప ఎన్నికలు సైతం జరపనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ నియోజకవర్గం కూడా ఉంది.

## హిట్ లిస్ట్‌లో సిద్ధిఖీ కుమారుడు!



**ముంబయి, అక్టోబరు 14:** ఎన్సీపి కీలక నేత, బాలీవుడ్ మిత్రుడు, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో ముంబయి నగరం ఉలిక్కిపడింది. ఆ కేసును విచారిస్తోన్న పోలీసులకు మరో కీలక విషయం తెలిసినట్లుసమాచారం. ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రీ కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్ధిఖీ, ఆయన కుమారుడు ఉంటారని తమకు ఆదేశాలు ఇచ్చిన వ్యక్తులు చెప్పారని షూటర్స్ వెల్లడించారు. ఇద్దరిపైనా దాడి చేసే వీలులేకపోతే ఎవరు దొరికితే వారిని హత్య చేయా లని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్ధిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. ముగ్గురు దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. ఇది ఒక కిరాయి హత్యని, వ్యాపారలావాదేవీల్లోగానీ, మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టులో విభేదాల వల్ల గానీ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సిద్ధిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశమున్న మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ హత్య కలకలం రేపుతోంది.

## పాకిస్థాన్ ప్రధాని విందుకు భారత్ విదేశాంగ మంత్రి!



**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. రెండురోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంఘం వార్షిక సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో పాక్ ప్రధాని ఇచ్చే డిన్నర్‌లో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు తెలిసింది. ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న తరుణంలో విదేశాంగ మంత్రి పాక్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్‌సిఓ సదస్సులో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారు. అనంతరం సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇచ్చే విందులో జైశంకర్ పాల్గొనే అవకాశాలున్నట్లు విశ్వసీన వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా ఆయన పాకిస్థాన్‌లో 24 గంటల కంటే తక్కువ సమయమే ఉండనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సమావేశానికి చైనా, రష్యా ప్రధానులు కూడా హాజరుకానున్నారు. ఇందుకోసం చైనా ప్రధాని ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకున్నారు. సభ్య దేశాల నుంచి ముఖ్యులు రానున్న నేపథ్యంలో ఇస్లామాబాద్ మొత్తం భద్రతావలయంలో ఉంది. ఈ యేడాది ఎస్‌సిఓ సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోంది.

ఇందులో భాగంగా భారత్‌కు ఆహ్వానం అందించింది. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం రెండు నెలల కిందటే ధృవీకరించింది. అయినప్పటికీ పాకిస్థాన్‌తో ఎటువంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని స్పష్టం చేసింది. అటు పాకిస్థాన్ కూడా ద్వైపాక్షిక చర్చలపై ఇలాగే స్పందించింది. తొమ్మిదేళ తర్వాత భారత విదేశాంగ మంత్రి పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబర్‌లో నాటి విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ అఫ్గాన్‌పై ఏర్పాటు చేసిన ఓ సదస్సులు భాగంగా పాక్‌కు వెళ్లారు.

## పూరీ జగన్నాథ్ ఆలయంలో భక్తులకు ఉచితంగా ప్రసాదం



**భువనేశ్వర్, అక్టోబరు 14:** పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. దీంతో ప్రభుత్వంపై ఏటా రూ.14 నుంచి 15 కోట్ల అదనపు భారం పడనుందని చెప్పారు. ఆర్థికంగా ఉన్న కొంతమందిభక్తులను ఈ పథకంలో చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. పూరీ జగన్నాథ ఆలయంలోని మహాప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఒడిశా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు ఆ రాష్ట్ర మంత్రి ఒకరు వెల్లడించారు. పవిత్ర ఒడియా కార్తీక మాసం తరువాత ఈ కార్యక్రమం అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. జగన్నాథుని ఆలయంలో దర్శనం అనంతరం భక్తులు ఇంటికి తిరిగి వెళ్లేప్పుడు వారి కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు మహాప్రసాదం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లుగా వివరించారు. ప్రభుత్వంపై భారాన్ని తగ్గించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. ఇది మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ జగన్నాథుడు ఆశ్వీదానుగ్రహం కలిగిస్తుందని సూచించారు.

## మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరేకు అస్వస్థత



**ముంబై, అక్టోబరు 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ముంబైలోని రిలయెన్స్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. గతంలోనూ గుండె సంబంధిత సమస్యలు తలెత్తడంతో 2012లో ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించారు.

అయితే ఆ తర్వాత నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం లేదు. కాగా, ఉద్ధవ్ థాకరే రొటీన్ ఆరోగ్య పరీక్షల కోసం సోమవారం ఉదయం ఆస్పత్రిలో చేరాని, సాయంత్రానికల్లా ఆయన డిశ్చార్జి అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే, థాకరే మరోరోజు ఆస్పత్రిలో ఉండవచ్చని, మంగళ వారం ఉదయం లేదా సాయంత్రం డిశ్చార్జి కావచ్చని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి.

**పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు: ఆదిత్య థాకరే**

కాగా, ముందస్తుగా అనుకున్నట్లుగానే ఆరోగ్య పరీక్షల కోసం ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో సోమవారం ఉదయం చేరానని, అందరి ఆశీస్సులతో అంతా సవ్యంగానే ఉందని, ప్రజాసేవ చేసేందుకు పూర్తి సన్నద్ధతతో ఆయన ఉన్నారని థాకరే కుమారుడు, శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే ఒక ట్వీట్‌లో తెలిపారు.

# తెలంగాణ సినీపరిశ్రమ ప్రపంచస్థాయికి ఎదగాలి



సోమవారం సచివాలయంలో జరిగిన గద్దర్ సినీఅవార్డుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## సినీపరిశ్రమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచ స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్యలు ఉన్నా వినడానికి పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అందరితో చెప్పాలని కోరినట్లు తెలిపారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికి వస్తే నంది అవార్డులను ఒక పండుగలా నిర్వహించే వారనీ, రాష్ట్ర విభజన తరువాత ఎందుకో గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలే దన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనం, తెలంగాణ అంటేనే ఆట, పాట ఇక్కడ బాధ వచ్చినా, సంతోషం వచ్చినా పాట ద్వారానే వ్యక్తపరుస్తామని గుర్తు చేశారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని కొనియాడారు. గద్దర్ ఒక లెజెండ్...ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని తాను అనుకోవడం లేదనీ, ప్రపంచంలోని అన్ని సమస్యలపై ఆయన ప్రజలను పాటలతో కదిలించారని కొనియాడారు. అన్ని అంశాలు పరిశీలించే ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు వివరిం చారు. అన్ని రంగాలకు గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. సినీ పరిశ్రమలోని అందరినీ గౌరవించు కోవాలనీ, ప్రతీఅవార్డు గొప్పగా జరగాలనీ, ఏ తేదీన జర పాలనేది కమిటీ నిర్ణయం తీసుకోవాలన్నారు. గద్దర్‌ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగాప్రభుత్వం గుర్తించిందనీ, కొద్ది రోజుల్లోనే కమిటీ మరోమారు సమా వేశమై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు ఈ సమావేశంలో సినీ నిర్మాత దగ్గు బాటి సురేశ్ మాట్లాడుతూ స్కిల్ వర్సిటీలో యాక్టింగ్ స్కిల్స్ కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్‌రాజు, హరిశంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, గుమ్మడి విమల, సమాచార ఉండాలని ప్రభుత్వం కోరుతోందని తెలిపారు. గద్దర్ అవార్డుల కార్య క్రమం గొప్ప పండుగలా

# గ్రామీణ రహదారులకు మహర్దశ

## రూ.1377.66 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని గ్రామీణ ప్రాంత రహదారులకు మహర్దశ పట్టింది. 92 నియోజకవర్గాలలోని 641 పనులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 323 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మించేందుకు రూ.1377.66 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మానానికి ప్రభుత్వం నిధులను కేటాయించిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రెండు మూడు రోజుల్లో సిఆర్‌ఆర్ రహదారుల కోసం మరో రూ.400కోట్లు విడుదల చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# తెలంగాణ హక్కుల కోసం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పోరాడరెందుకు?

## కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల శ్రీనివాస్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎందుకు పోరాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, టీచర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చింది బండి సంజయ్‌కి గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నించారు. కులగణన పేరుతో టైం పాస్ చేస్తున్నాం అని బండి సంజయ్ అంటున్నారు. కానీ వర్షాల కారణంగా రాష్ట్ర అతలాకుతలం అవుతుంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురాకుండా ఎందుకు టైంపాస్ చేశారన్నారు. పేదలకు మంచి చేయాలని హైడ్రా చేపడుతుంటే ప్రతిపక్షపార్టీలు అనవసరంగా పేదలను రెచ్చగొడుతున్నారన్నారు. జవహర్‌నగర్‌లో పేదలకు 150 గజాలు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారన్నారు. మేం చేసే పనులను అడ్డుపడాలని బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సమాధానం చెప్తారన్నారు.

# బిజెపి అంటేనే బిసిల వ్యతిరేక పార్టీ

## కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** బిజెపి అంటేనే బిసిలకు వ్యతిరేకమైన పార్టీ అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాటలను నిలెబట్టుకుంటు న్నామన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే కులగణన జరగాలని రాహుల్‌గాంధీ నిర్ణయించారన్నారు. అలాంటి మంచి నిర్ణయంపై కూడా బిజెపి విమర్శలు చేస్తుందన్నారు. కులగణన చేస్తే బండి సంజయ్‌కు జరిగే నష్టం ఏమిటన్నారు. బిజెపికి ఎందుకు భయపడుతుందన్నారు. బిజెపి అంటేనే బిసి వ్యతిరేక పార్టీ అన్నారు. బిసి రిజర్వేషన్లు తగ్గడానికి బిఆర్ఎస్ కూడా కారణం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసి బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నారన్నారు.

# దూరదర్శన్, ఆకాశవాణిలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రంలో కాంట్రాక్టు, పూర్తికాలపు ప్రాతిపదికన కాపీ ఎడిటర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను ప్రసారభారతి వెబ్ చిరునామా హెచ్‌టిటిపిఎస్:అప్లికేషన్స్.ప్రసార్‌భారతి.ఓఆర్‌జి ద్వారా నిర్ణీత గడువులోగా స్పందించాల్సి ఉంటుంది. అలాగే, కాపీ ఎడిటర్ ఉద్యోగానికి సంబంధించిన విద్యార్హతలు, వయసు, నిర్వహించాల్సిన పనులు, భత్యం వంటి అదనపు సమాచారం కోసం ప్రసారభారతి వెబ్‌సైట్‌లోని వేకెన్సీ విభాగంలో ఉన్న నోటిఫికేషన్‌ను చూడవచ్చు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటి పిఎస్:ప్రసార్ భారతి. జిఒవి.ఇన్.పిబి వెకెన్సీస్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

# తెగ తాగేశారు!

## దసరా 'కిక్కు' సామాన్యం కాదు..

## 10 రోజుల్లో రూ. 1,100 కోట్ల విక్రయాలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగలు ఎక్సైజ్ శాఖకు కాసుల పంట పండించాయి. ప్రతీ ఏటా ఈ రెండు పండుగల సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా జరుగుతుంటాయి. ఈ ఏడాది కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1100 కోట్ల విలువైన మద్యాన్ని సేవించారు. గత ఏడాదితో పోలిస్తే బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు మద్యం ఆదాయం భారీగా తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1171 బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు జరుగుతుంటాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మోతాదులో అమ్ముడవుతుంది. ఈసారి అదే అంచనాతో ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. అయితే, ఆర్డర్లు ఊహించిన దానికన్నా అధికంగా ఉండటంతో ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆది వారాల్లో పీక్స్‌కు చేరుకుంది. సెప్టెంబర్ 30 వరకు రూ. 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరుగగా, అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ.1100 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ అధికారులు వెల్లడించారు. కేవలం 10 రోజుల వ్యధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడైనట్లు వివరించారు.

మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడి, ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకు గాను అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత ఏడాది రూ.312 కోట్లు మాత్రమే ఖజానాకు మద్యం విక్రయాల ద్వారా ఆదాయం సమకూరింది.

గతంతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం ఈ జిల్లా నుంచి రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం. కాగా ఈ ఏడాది మందుబాబులు బతుకమ్మ, దసరా పండుగల సీజన్‌లో హార్డ్ డ్రింక్ కంటే సాఫ్ట్ డ్రింక్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. దసరా పండుగ వేళ రాష్ట్రంలో 17.59 లక్షల కేసుల బీర్లు అమ్మకాలు జరుగడం ఇందుకు నిదర్శనం.

# ఇద్దరు అటవీ అధికారులు సస్పెన్షన్

## మరో ఇద్దరు ఒప్పంద ఉద్యోగుల తొలగింపు

## అటవీశాఖ అధికారులు దావతే కారణం



సస్పెన్షన్‌కు గురైన అధికారి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయంలో పని చేస్తున్న నలుగురు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో రవి ప్రసాద్ సోమవారం తెలిపారు. డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా డిఎఫ్‌వో తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయ ఆవరణలో ఈనెల 11న అటవిశాఖ అధికారులు మందు మాంసంతో దావత్ నిర్వహించుకున్నారు. ఈ దావత్‌లో అటవి శాఖ ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ దావత్ కట్ట మిషన్ల నిర్వాహకులు ఇచ్చినట్లు సమాచారం. ఈ దావత్ విషయం ఉన్నత అధికారులకు తెలియడంతో విచారణ చేపట్టగా వాస్తవమే అని తేలింది. దీంతో డిప్యూటీ రేంజ్ అరుణ్ కుమార్ కొండగట్టు బీట్ ఆఫీసర్ సాయిరాం లను సస్పెండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ పనిచేస్తున్న టెక్నిషియన్ లక్ష్మణ్ వాచ్‌మెన్ రెహమాన్‌ను విధుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ దావత్‌లో మరో కొంత మంది ఉద్యోగులు కట్ట మిషన్ల నిర్వాహకులు పాల్గొన్నట్లు సమాచారం. ఇంకెంతమంది ఉద్యోగులు పాల్గొన్నారు అనే విషయమై సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

# 24 నుంచి బిసి కమిషన్ జిల్లాల్లో బహిరంగ విచారణ

## ఉమ్మడి 10 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు

## బిసి కమిషన్ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. భవిష్యత్ కార్యాచరణ కోసం సోమవారం బిసి కమిషన్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది. సమావేశానికి ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాని యాను ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి చేస్తున్న సన్నాహకాలను కమిషన్‌ను వివరించారు సందీప్ కుమార్ సుల్తానియా. బీసీ సంక్షేమ శాఖ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సమన్వ యంతో బీసీ కమిషన్ పర్యవేక్షణలో కుల గణన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాల్సి ఉంది. ఈ అధ్యయనంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పాత 10 జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 24 నుంచి ప్రారంభించాలని బీసీ కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇందుకుగానూ త్వరలోనే కమిషన్ నోటిఫికేషన్ ను జారీ చేయనుంది. అన్నీ వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవాలని, ఇందులో భాగంగా వెనుకబడిన తరగతులకు చెందిన మేధావులతో త్వరలోనే సమావేశమై సంప్రదింపులు జరపాలని కమిషన్ నిర్ణయించింది. రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలని రాష్ట్రం ప్రభుత్వం జీవో నంబర్ 18ని జారీ చేసిన విషయం తెలిసిందే. ప్లానింగ్ శాఖ నోడల్ శాఖగా సమగ్ర సర్వేను నిర్వహించనున్నారు.

# సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డులో కారుణ్య నియామకాల విషయాన్ని పరిశీలించండి



## ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డులో కారుణ్య నియామకాల విషయాన్ని పరిశీలించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌కోరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. కంటో న్మెంట్‌లో గత 15 సంవత్సరాల్లో కారుణ్య నియామకాలు జరగడం లేదని విమర్శలు వినిపిస్తు న్నాయన్నారు. అనేక కుటుంబాలు కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తు న్నారని, ఈ విషయంలో కేంద్రం అనుకూల నిర్ణయం తీసుకోవాలని చాలా కాలంగా బాధిత కుటుంబాలు అభ్యర్థిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తమకు మేలు జరుగుతుందని, ఈ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారవారు ఆశతో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసెస్ ఆఫ్ ప్రాఫిట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈటల**

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సోమవారం ఢిల్లీలో లోకసభ జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసర్స్ ప్రాఫిట్ ఎన్‌లైట్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసింది. ఈ క్రమంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటలను పలువురు ఎంపిలు అభినందించారు.

# కులగణన వల్ల పంచాయతీ ఎన్నికల్లో అధిక మెజారిటీ

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ఆశాభావం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కులగణన చేయడం వల్ల పంచాయతీ ఎన్నికల్లో అధిక మెజార్టీ వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ మాట ప్రకారం అసెంబ్లీలో కులగణన అమలు చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చారని, అదేవిధంగా మాటలను అమలు చేస్తున్నారన్నారు. నరేంద్రమోడి ఒక బిసి అయినప్పటికీ పది సంవత్సరాలుగా బిసిలను పట్టించుకోలేదన్నారు. కులగణనతో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. తమ వద్దకు వచ్చే బడుగు బలహీన వర్గాల సంఖ్యను నమోదు చేయాలని పార్టీ నేతలను కోరుతున్నానన్నారు. మన రాష్ట్రంలో కులగణన అమలు చేసి మొట్టమొదటి తెలంగాణను దిక్సూచిగా నిలబెట్టాలన్నారు. కర్ణాటకలో కూడా కులగణన అమలు అయ్యేలా చూస్తామన్నారు. నేను ఎప్పటికీ కాంగ్రెస్‌పార్టీలోనే ఉండి పార్టీకి సేవ చేస్తా అన్నారు. నా బుక్ లాంచ్‌కి పార్టీ అభిమానులంతా రావాలని కోరుతున్నానని, నా పుస్తకం చదవడం వల్ల భవిష్యత్తు తరాలు ప్రేరణ పొందుతారు అన్నారు.

# సికిందరాబాద్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

## దోషులను కఠినంగా శిక్షించాలని వివిధ పార్టీల నేతల డిమాండ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబరు 14, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయ సమీపంలోని కుమ్మరిగూడలో ప్రసిద్ధిగాంచిన ముత్యాలమ్మ దేవాలయం తలుపులను కొందరు దుండగులు బద్దలుకొట్టి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అదేవిధంగా ఆలయంపైన ఉన్న చిన్నచిన్న విగ్రహాలను బయటికి పడవేయడంతో విషయం తెలుసుకున్న స్థానికులు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిపై కఠినచర్యలు తీసు కుంటామని పోలీసులు తెలిపారు. దసరా నవరాత్రుల ముగింపురోజే ఈ ఘటన జరగడం బాధాకరమని స్థానికులు, భక్తులు వివిధ పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఉత్తర మండలం డిసిపి రేష్మి పెరుమాల్, ఉత్తర మండలం పరిధి లోని ఎసిపిలు, ఆయా పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అందోళనకారులను శాంతింపజేశారు. నిందితులను కఠినంగా శిక్షిం చాలని ఆలయం వద్ద ధర్నా నిర్వహించారు. పోలీ సులు ఆందోళనకారులను అరెస్టుచేసి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**ఆలయాలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని సర్కార్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్ మహానగరంలో హిందూ దేవాలయాలపై వరుసదాడులు జరుగు తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. కొన్ని మతో న్మాద శక్తులు దాడులకు పాల్పడుతూ మతకలహాలు సృష్టించడానికి ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. రోజుల వ్యవధిలోనే పలు దేవాలయాలో నాలుగు సార్లు సంఘటన జరగడం బాధాకరమన్నారు.



# పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా శ్రీపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి

## రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సంఘం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** త్వరలో తెలంగాణలో జరగబోయే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పీఆర్‌టీయూ టీఎస్ తమ అభ్యర్థులను ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న పింగిలి శ్రీపాల్ రెడ్డిని నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని అధికారికంగా ఎంపిక చేసినట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి సోమవారం తెలిపారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రస్తుతం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తు న్నారు. సిద్దిపేట జిల్లాకి చెందిన వంగ మహేందర్ రెడ్డి సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేస్తూ.. ఏడాదిన్నర క్రితమే ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. సంఘం నియమావళి ప్రకారం 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఇద్దరు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్రన ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్ రెడ్డి, పూల రవీందర్‌తోపాటు సంఘం మాజీ నాయకులు బీరెల్లి కమలాకర్ రావు, పి వెంకట్‌రెడ్డి, గుర్రం చెన్నకేశవ రెడ్డి, గుండు లక్ష్మణ్, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న సంఘం నాయకులకు ఉపాధ్యాయులు ఓటేసి ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుడు విజయరామరాజు కన్నుమూత

## నివాళులు అర్పించిన మాజీమంత్రి హరీశ్‌రావు

**పెద్దశంకరంపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ జెడ్పీటీసీ విజయరామరాజు (42) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో విజయ రామరాజు పాత్ర అనన్య సామాన్యం. స్థానికంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. అప్పట్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని సైతం వదులుకొని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో నారాయణఖేడ్ నియోజక వర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ రామరాజు స్వస్థలం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం. ఇతను గ్రామ సర్పంచిగా, జెడ్పీటీసీగా, పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. విజయరామరాజు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అత్యంత సన్నిహితులకు గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన మృతి పట్ల పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కన్నీరు మున్నీరయ్యారు. మాజీ మంత్రి హరీష్‌రావు గ్రామానికి చేరుకొని విజయరామరాజు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈయన వెంట జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, మాజీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ భిక్షపతి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీశ్‌రావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు అన్నివిధాలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. విజయరామరాజు అంత్యక్రియల్లో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య విజయ రామరాజు అంత్యక్రియలు జరిగాయి.



భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# ఇతర రాష్ట్రాలకు తరలుతున్న పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలో పత్తి దిగుబడి వస్తోంది. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే రేటు రావడంతో గత్యంతరం లేక పలువురు రైతులు తెగనమ్ముకుంటుండగా, వ్యాపారులు వాటిని పక్క రాష్ట్రాలకు తీసుకెళ్లి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. రాష్ట్రంలో ఇంత వరకూ పత్తి కొనుగోళ్లు ప్రారంభించలేదు. దీంతో ప్రైవేటు వ్యాపారులు, దళారులదే రాజ్యమవు తోంది. వర్షాల కారణంగా పత్తి నాణ్యత దెబ్బతిన్నదని వ్యాపారులు పత్తి ధరలను తగ్గించి వేశారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు 6,700 రూపాయల నుండి 7 వేల రూపాయల వరకూ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో దళారులు అయితే రైతుల వద్ద 6 వేల రూపాయలు నుండి 6,400 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కాగా ఇటీవల తెలంగాణలో పత్తికి రికార్డు స్థాయిలో రేటు పలికింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కంటే భారీగా మంచి రేటు పలికింది. కేంద్రం పత్తి క్వింటాలుకు 7,521 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్వింటాల్‌కు 8 వేల రూపాయలు నుండి 8,500 రూపాయల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్లలోకి పత్తి అధికంగా రావడంతో నాణ్యత పేరుతో వ్యాపారులు వాటి రేట్లను తగ్గించి వేశారు. ఇలా కొనుగోలు చేసిన పత్తిని దళారులు, వ్యాపారులు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి 9 వేల రూపాయకు పైగా అమ్ముకుంటున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు.

# నల్గొండ జిల్లా గుర్రంపోడ్ ఎస్ఐ నారాయణరెడ్డిపై వేటు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** హత్య కేసులో ఇద్దరు నిందితులను జాబితాలో చేర్చకుండా లంచం తీసుకున్నందుకు నల్గొండ జిల్లా గుర్రంపోడ్ ఎస్ఐ నా రాయణ రెడ్డిని సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. క్రైం నంబర్ 118/24 కేసులో ఎ2, ఎ3లను నిందితుల జా బితాలో చేర్చకుండా కానిస్టేబుల్ 3524 ద్వారా ఎస్ఐ నారాయణ రెడ్డి లక్ష రూపాయల లంచం తీసుకున్నట్లు జిల్లా ఎస్పి జరిపిన విచారణలో తేలినందున ఎస్ఐను ఐజి సత్యనారాయణ సస్పెండ్ చేశారు. దీనిపై తదుపరి విచారణ ఆధారంగా ఎస్ఐపై చర్యలు వుంటాయని ఐజి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణతో పాటు డ్రగ్స్ కేసులో నిందితులకు సహకరించినందుకు మల్టీ జోన్ 2 పరిధిలో పలువురు సిఐలు, ఎస్ఐలపై వేటు పడడం తెలిసిందే.

# సివరేజ్ ఓవర్‌ఫ్లోపై గూగుల్‌మ్యాప్‌లో నమోదు

## జలమండలి 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఎండి అశోక్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఎండి అశోక్‌రెడ్డి సమీక్షించారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ప్రధాన కార్యాలయంలో డాష్‌బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో సివరేజ్ ఓవర్‌ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసిసికి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నెంబర్లను జిపిఎస్ ఆధారంగా గూగుల్‌మ్యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్‌లో ఒక బుడగలా కనిపించేలాగా ఏర్పా టు చేశామన్నారు. ఫిర్యాదుల సంఖ్యను బట్టి ఆ బుడగ పరిమాణం మారు తుందని చెప్పారు. ఆ ఏర్పాటు వల్ల సమస్య తీవ్రతను బట్టి అధికారులు దాన్ని పరిష్కరించే వీలుందన్నారు. ఈ సమావేశంలో ఇఎన్‌సి, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు స్వామి, విజయరావు పాల్గొన్నారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**వరంగల్ బ్యూరో (హనుమకొండ), అక్టోబరు 14 :** వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కేంద్ర బొగ్గు గనులు, మైన్స్ శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సోమవారం దర్శనం చేసుకున్నారు.

భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన కేంద్ర మంతి కిషన్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ఆర్డీవో వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఆల యానికి వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అధికారులు ఘన స్వాగతం పలకగా, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మ వారికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు కేంద్రమంత్రికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మ వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆలయ పూజారులు ఆలయ వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రత ప్రాధాన్యం దృష్ట్యా వియల్‌ఎఫ్ ప్రాజెక్టు మద్దతు ఇస్తున్నాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** రంగారెడ్డి జిల్లాలోని పూడూర్ గ్రామంలో వియల్‌ఎఫ్ స్టేషన్,నేవల్ బేస్ ఏర్పాటుపై కేంద్రానికి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్,జి.కిషన్‌రెడ్డి,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కలిసి పూడూరులో వియల్‌ఎఫ్ స్టేషన్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. వికారాబాద్ మండలం పూడూరు పరిధిలోని దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్‌లో 1174 హెక్టార్ల భూమిని(2900 ఎకరాలు) రాడార్ స్టేషన్ ఏర్పాటుకు బదిలీ చేసేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డిసెంబర్ 19,2017న జీవో నెం.44 జారీ చేసినట్లు సిఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అటవీ సంరక్షణ చట్టం,1980లోని సెక్షన్-2 ప్రకారం విశాఖపట్నంలోని హెడ్ క్వార్టర్స్ ఈస్టర్న్ నేవల్ కమాండ్‌కు అనుకూలంగా బిఆర్ఎస్ ప్రభుత్వమే ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.

అప్పుడు బిఆర్ఎస్ తుది ఆమోదం తెలిపిన ప్రాజెక్టును ఇప్పుడు కెటిఆర్ వ్యతిరేకిస్తున్నారని తప్పుపట్టారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్టును వ్యతిరేకించడం, ముందుగా ఆమోదించి ఇప్పుడు రాజకీయం చేయడం కెటిఆర్ నిజస్వరూపాన్ని తెలియజేస్తుందన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశ భద్రత ప్రాధాన్యం దృష్ట్యా ఈ ప్రాజెక్టు మద్దుతు ఇస్తున్నామన్నారు.

## దామగుండంలో వియల్‌ఎఫ్ రాడార్ స్టేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** వికారాబాద్ జిల్లా దామగుండంలో వియల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఓవైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో లక్షా 50వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కెటిఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని కెటిఆర్ స్పష్టం చేశారు.

దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్టును ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని కెటిఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బిఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కెటిఆర్ ప్రశ్నించారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా అలహాబాద్-బెంగుళూరు-అలహాబాద్, ముంబై- కరీంనగర్- ముంబై మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడు పుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలహా బాద్‌లో బెంగుళూరు వెళ్లే నెంబర్ 04131 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి ఆదివారం అలహాబాద్ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో బెం గళూరు నుంచి అలహాబాద్ వెళ్లే నెంబర్ 04132 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 16 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి బుధవారం బయ ల్దేరుతుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో మాణిక్ పూర్, సత్నా, కత్ని, జాబల్‌పూర్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, వరంగల్లు, ఖమ్మం, విజయవాడ, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూర్, కాట్పాడి, జోలార్ పేట్, క్రిష్ణరాజపురం స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే ఎల్‌టిటి ముంబై నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 01067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 నుంచి నవంబర్ 5వరకు ప్రతి మంగళవారాల్లో ఎల్‌టిటి ముంబై నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి ఎల్‌టిటి ముంబై వెళ్లే నెంబర్ 01068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 నుంచి నవంబర్ 6 వరకు ప్రతి బుధవారాల్లో కరీంనగర్ నుంచి బయల్దేరు తుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు థానే, కళ్యాణ్, ఇగత్‌పూరి, నాసిక్, మన్మాడ్, నాగర్ సోల్, ఔరంగాబాద్, జాల్నా, పార్టూర్, సెలూ, పర్బనీ, పూర్ణా, నాందేడ్, ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసరా, నిజామాబాద్, ఆర్మూర్, మెట్పల్లి, కొరాటాల స్టేషన్లలో నిలుస్తాయి.

# వ్యవసాయ పంపుసెట్లకు సౌరవిద్యుత్

### ఒక్కో ప్యానల్ సామర్థ్యం 5 కిలోవాట్లు.. 30 శాతం సబ్సిడీ ఇవ్వనున్న కేంద్రం

### రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా 20 వేల కనెక్షన్లు.. రైతులు అమ్మే కరెంట్‌కు యూనిట్‌కు రూ.3.13 చెల్లింపు

### సాగుకయ్యే కరెంట్ పోగా మిగిలింది రైతుకు ఆదాయం

### వ్యవసాయ పవర్ ఫీడర్‌లకు ఒకే సౌరవిద్యుత్ వ్యవస్థ

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) పథకం కింద రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా దాదాపు 20 వేల పంప్ సెట్లకు సోలార్ ఫలకాలను అమర్చనుంది. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా నడిచే వ్యవసాయ పంప్ సెట్లకు పిఎం కుసుమ్ పథకం యొక్క కాంపోనెట్ సి కింద కేంద్రం ఒక బోర్‌వెల్‌కు 5 కిలోవాట్ సామర్థ్యంతో సోలార్ ప్యానల్‌ను అమర్చనుంది. ఈ విధంగా వ్యవసాయ బోర్లకు అమర్చే సోలార్ పవర్ ఫీడర్లు అన్నింటినీ ఒకే సౌర విద్యుత్ వ్యవస్థగా అనుసంధానించనున్నారు.

ఇందులో భాగంగా సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్‌ను విద్యుత్ లైన్లకు లింక్ చేసి నెట్ మీటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పంటల సాగు నిమిత్తం బోర్లకు వినియోగించే కరెంటును మినహాయించి సోలార్ ప్యానల్ ద్వారా ఉత్పత్తి అయిన మిగిలిన యూనిట్లను విద్యుత్ శాఖ రైతుల వద్ద నుంది కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒక్కో యూనిట్‌కు 3 రూపాయల 13 పైసలను రైతులకు చెల్లించేందుకు కేంద్రం ధరను కూడా నిర్ణయించింది. ఈ విధంగా వ్యవసాయ పంప్ సెట్లకు సౌర విద్యుత్ ప్యానల్‌ను ఏర్పాటు చేసేందుకు రైతులకు అయ్యే ఖర్చు మొత్తంలో 30 శాతం కేంద్రం సబ్సిడీ ఇవ్వనుంది. ఒక్కో వ్యవసాయ పంప్ సెట్‌కు సోలార్ ప్యానల్ ఏర్పాటుకు మొత్తం 2 లక్షల 50 వేల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. ఇందులో 30 శాతం మేర 75 వేల రూపాయలను కేంద్రం సబ్సిడీ కింద భరించనుంది. మిగిలిన 1 లక్షా 75 వేల రూపాయలను రైతులు తమ వాటా సొమ్ముగా చెల్లించాల్సి ఉంటుంది. ఇంత మొత్తాన్ని రైతులు భరించ లేరని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం మరి కొంత సబ్సిడీని అందించి ప్రోత్సహించినట్లయితే ఎక్కువ మంది సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు వస్తారని కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి సూచించినట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

కాగా కేంద్రం అమలు చేయనున్న వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తెలంగాణలో రాష్ట్ర రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిఎస్ రెడ్కో) నోడల్ ఏజెన్సీగా పనిచేయనుంది. ఈ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రాష్ట్రంలో ఆసక్తి చూపించే రైతులను గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన రైతులు సౌర శక్తితో పనిచేసే వ్యవసాయ బోర్‌వెల్‌ల ఏర్పాటుకు ఆసక్తి కనపరుస్తున్నట్లు చెబుతున్నారు. వారిలో పలువురు రైతులు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు కూడా చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని దక్షిణ తెలంగాణలో కూడా సోలార్‌తో పనిచేసే బోర్ వెల్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కలిగిన రైతులను గుర్తించనున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది. రాష్ట్రంలోని దాదాపు 29 లక్షలకు పైగా బోర్‌వెల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది. ఈ పరిస్థితుల్లో తమ జేబు నుండి లక్షల రూపాయలను మొత్తాన్ని ఖర్చు చేసి సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసేందుకు తక్కువ మంది రైతులు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

# వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

### రాజన్నకు బంగారు తాపడం, వెండి పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు

### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** రాజన్న ఆలయానికి బంగారు తాపడం, వెండి పల్లకీలు, ఉత్సవ మూర్తులను తయారు చేయిస్తామని మంత్రి కొండా సురేఖ అన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో పర్యటించిన మంత్రి కొండా సురేఖకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్ప గుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేవారు. మనవడి పుట్టివెంట్రుకల కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజన్న దేవాలయ అభివృద్ధిపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలోనే రాజన్న దేవాలయ అభివృద్ధిపై సిఎం స్థాయిలో అత్యున్నత సమావేశం జరుగుతుందని, శాస్త్రాల ప్రకారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని రకాల వసతులను కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నారని అన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, యాదాద్రి ఆలయానికి 63 కేజీలతో బంగారంతో తాపడం ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయం వద్ద 65 కేజీల బం గారం, 5వేల కిలోల వెండి అందుబాటులో ఉందని, వీటిని ఉపయోగించుకొని వేములవాడ ఆలయానికి సైతం బంగారు తాపడం, వెండితో పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు రూపొందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి బద్ది పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, ఆర్‌డిఓ రాజేశ్వర్, ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌పై సిటీ సివిల్ కోర్టులో పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 14:** తిరుపతి లడ్డూపై ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పిటీషన్ దాఖలైంది. న్యాయవాది ఇమ్మనేని రామారావు సోమవారం ఈ పిటీషన్ దాఖలు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయి. శాస్త్రీయమైన ఆధారాలు ఏవీ లేకుండా తిరుపతి లడ్డూలో జంతుమాంసంతో చేసిన నెయ్యి కలిసిందని పవన్ వ్యాఖ్యానించారని పిటీషన్‌లో పేర్కొన్నారు. డిప్యూటీ సిఎంగా ఉన్న పవన్ తన హోదా మరచి వివాదస్పద వ్యాఖ్యలు చేశారని, పవన్ వ్యాఖల్యను సుప్రీంకోర్టు సైతం తప్పుపట్టిందన్నారు. ఇంటర్నెట్‌లో పవన్ మాట్లాడిన వీడియోలు డిలీట్ చేయించాలని పిటీషన్‌లో కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో భారీగా పెరిగిన వడ్డీకాసులవాని హుండీ ఆదాయం

### తొమ్మిదిరోజుల రాబడి రూ.28.72 కోట్లు

### మూలవిరాట్టును దర్శించుకున్న 6.74లక్షలమంది భక్తులు



**తిరుమల, అక్టోబరు 14 ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండలపై అత్యంత భక్తి భావంతో జరిగిన శ్రీవేం కటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో దాదాపు 29కోట్లు రూపాయలు కానుకల రూ పంలో హుండీ ఆదాయం చేకూరింది. తొమ్మిది రోజులు పాటు జరిగిన స్వామివారి వాహనసే వల్లో పాల్గొని, అనంతరం ఆనందనిలయంలోని శ్రీనివాసుడి మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకలుగా హుండీలో సమర్పించారు తొమ్మిదిరోజులు వరుసగా 3.56కోట్లు రూ పాయలు, 2.60కోట్లు, 2.54కోట్లు, 3.63 కోట్లు, 3.31కోట్లు, 4.10కోట్లు, 3.88కోట్లు, 2.72కోట్లు ,2.56కోట్లు రూపాయలు ఇలా వరుసగా దేవదేవునికి ఆదాయం లభించింది. ఇక భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా తిరుమలకు చేరుకుని రోజుకు రెండు వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో స్వామివారిని దర్శించుకున్న వారి సంఖ్య 6.74లక్షలమందికిపైగా ఉన్నారు. దేవదేవుని దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్యకంటే స్వామివారి వాహనసేవల వీక్షణకు 16లక్షల మంది భక్తులు రావడం విశేషం. ఈనెల 8వతేదీ జరిగిన ఒక్కగరుడసేవరోజునే దాదాపు 3.50లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారి వాహనసేవతో ముక్తులయ్యారు. ఈ భక్తులందరూ 30లక్షలు లడ్డూలు కొనుగోలు చేశారు. తిరుమలకు తొమ్మిదిరోజులు వచ్చిన ప్రముఖులేగాక సామాన్యభక్తులు కూడా సం తోషంగా తిరిగి వెళ్ళేలా టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివి ఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి సమన్వయంతో వ్యవహరించారు.

## అత్త, కోడలు గ్యాంగ్ రేప్‌పై ప్రత్యేక కోర్టు విచారణ

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలపై నేరాలు చేసిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా వేగంగా శిక్ష పడేలా ధర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్య మంత్రి డిజీపి ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా,చిలమత్తూరు మండలం,నరల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణపై సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి ప్రత్యేకకోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలన్నారు. దీని కోసం హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ఆయన అన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టుద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు,మహిళలపై దాడి వింటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిందన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలింది. నేరస్థులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిసిటివి కెమేరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని సిఎం అన్నారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడ తీసుకోవాలని..ఎక్కడైనా లైంగిక వేధింపులు, ఘర్షణలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు.

పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని కూడ పోలీసు శాఖ కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు,మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళా స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతిభద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటా మని సిఎం చంద్రబాబు అన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### పెండింగ్ అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలి

**రఘునాథపాలెం, అక్టోబరు 14, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.17.50లక్షలతో రజబ్‌అలీ నగర్‌లో చేపట్టిన అంతర్గత (6) సిసి రోడ్డు డ్రైనేజి నిర్మాణ పనులకు రూ.30లక్షలతో ఎన్‌వి.బంజరలో చేపట్టిన (7) సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు రూ.87లక్షలతో పంగిడిలో చేపట్టిన (22) సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలనాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రైన్, రోడ్డు నిర్మాణ సమయంలో లెవల్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి అధికారులకు సూచించారు. గుడిసెలు, రేకులషెడ్లలో ఉంటున్న వారి వివరాలు అందజేస్తే వారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రఘునాథపాలెం మండ లంలో పోడు పట్టాలు జారీ చేసిన గిరిజన రైతులు వారి పోలాల్లో వేసుకున్న బోర్లకు విద్యుత్తు కనెక్షన్ అందజేసేందుకు అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రి గిరిజన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సర్వేజరిగి మిగిలి ఉన్న పోడు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి గిరిజన అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో ఆదేశించారు. రఘునాథపాలెం మండలంలో పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడి భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అవసరమైన నిధులు ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 2లక్షలకు పైగా ఉన్న రుణాలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటిస్తుందని దాని ప్రకారం లబ్దిదారులు 2లక్షల పైన ఉన్న రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తుందన్నారు. ఎన్.వి.బంజర గ్రామంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న పోలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అవసరమైన అదనపు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్‌శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్, డిఈయు మహేష్‌బాబు, ఏఈ జె.చిరంజీవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మానుకొండ రాధాకిషోర్, సాదు రమేష్‌రెడ్డి, మండల ఇంచార్జ్ మలీదు జగన్, మండల నాయకులు భూక్యాలాలు, మాజీ ఎంపిటిసి భీమా, మారం కరుణాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితర నాయకులు

## కులగణనపై కుట్రలు చేస్తే సహించం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 14, ప్రభాతవార్త :** కులగణనపై ఎలాంటి కుట్రలు చేసినా సహించే ప్రసక్తేలేదని, కులగణనపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. కులగణన అయితదా.... పోతదా .... అంటూ వెటకారంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని జాజుల అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కులగణనపై జీఓ జారీచేసి మాటనిలబెట్టుకున్నాడని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం బిసిలకు ఇచ్చిన కానుకగా అభివర్ణించారు. కులగణనకు అడ్డుతగిలినా, అడ్డుపడినా రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు. బిసిల కార్యసాధనకు ఈ రెండు నెలలు ఎంతో ముఖ్యమని, బిసి బిడ్డలంతా కులగణన పూర్తయ్యేవరకు చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కులగణనపై రాష్ట్రప్రభుత్వం జీఓ జారీచేస్తే కెసిఆర్, కెటిఆర్‌లు ఎందుకు నీరువిప్పడం లేదని ప్రశ్నిస్తూ 24గంటల్లో తమ వైఖరిని తెలపాలని జాజుల డిమాండ్ చేశారు. కుందారం గణేష్‌చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగిస్తూ ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాభిషేకం చేయాలని బిసి శ్రేణులకు సూచించారు. 2న అకిలపక్ష సమావేశం, 22న మేధావులు, కవులు, రచయితలతో సమాలోచన సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో దుర్గయ్యగౌడ్, ఎన్.బాలరాజుగౌడ్, ఎం.భాగయ్య, భాస్కర్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బడ్జెట్‌తో వస్తున్న మూవీ 'గేమ్ ఛేంజర్'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్‌ఛేంజర్. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. ముందుగా ఈ సినిమాను డిసెంబర్‌లో క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు వచ్చే యేడాది సంక్రాంతికి విడుదల చేస్తున్నారు. ఈ విషయంపై చిత్ర నిర్మాతల్లో ఒకరైన దిల్‌రాజు స్పష్టతనిచ్చారు. ఆయన మాట్లాడుతూ, గేమ్ ఛేంజర్‌ను ముందుగా ఈ యేడాది క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలని ప్లాన్ చేశాం. కానీ సినిమాను వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నప్పుడు క్రిస్మస్ కంటే సంక్రాంతి అయితే బావుంటుందని నాతో పాటు బాలీవుడ్, కోలీవుడ్, కర్ణాటక ఓవర్ సీస్‌లోని తర డిస్ట్రిబ్యూటర్స్ అందరూ భావించారు. ఈ ఆలోచనను నేను చిరంజీవికి, యువి క్రియేషన్స్ సంస్థకు తెలియచేశాం. మూడేళ్లుగా గేమ్ ఛేంజర్ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నామని చెప్పాం. వాళ్లు రూపొందిస్తోన్న విశ్వంభర సినిమా కూడా భారీ బడ్జెట్ సినిమానే. వాళ్లు సంక్రాంతి రావడానికి వాళ్ల విశ్వంభర సినిమాను మరో రిలీజ్ డేట్‌కు విడుదల చేయాలనుకుంటున్నారు. నిజానికి



విశ్వంభర సినిమా పోస్ట్ ప్రొడక్షన్‌తో సహా పూర్తవుతుంది. అయితే నా కోసం మా సినిమా కోసం వాళ్ల సినిమాను మరో రిలీజ్ డేట్‌కు రిలీజ్ చేయడానికి ఒప్పుకున్నందుకు చిరంజీవికి, యువి క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, విక్కీకి నా ధన్యవాదాలు. గేమ్ ఛేంజర్ సినిమాను సంక్రాంతికి విడుదలు చేస్తున్నాం. ఇటు అభిమానులకు, అటు సినీ ప్రేక్షకులకు నచ్చేలా సినిమాను తీర్చిదిద్దుతూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నాం. ఆల్ రెడీ రెండు పాటలు విడుదలయ్యాయి. రెండూ సూపర్ హిట్ అయ్యాయి. రీసెంట్‌గా వచ్చిన రా మచ్చా మచ్చా, యూ ట్యూబ్‌లో మారుమోగిపోతోంది. తర్వాత టీజర్ వస్తుంది. తర్వాత మరో మూడు పాటలను రిలీజ్ చేస్తాం అన్నారు.

# 23 నుంచి 'నాగబంధం' షూటింగ్

పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు నిర్మించే పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా, డెవిల్: ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్‌తో దర్శకుడిగా సక్సెస్ ఫుల్ డెబ్యూ చేసిన తర్వాత, తన అప్ కమింగ్ డైరెక్షనల్ వెంచర్ నాగబంధం ది సీక్రెట్ ట్రెజర్ ప్రాజెక్ట్‌ని అనౌన్స్ చేశారు. అభిషేక్ నామా కథ, స్క్రీన్ ప్లే కూడా అందిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్ఐకె స్టూడియోస్ ప్రొడక్షన్ నంబర్ 1గా కిషోర్ అన్నపురెడ్డి ఈ మ్యాజిస్టిక్ ఎడ్వంచర్‌ని నిర్మించనున్నారు. తారక్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు. పెదకాపు సినిమాతో సక్సెస్ ఫుల్‌గా డెబ్యు చేసిన విరాట్ కర్ణ, తన పవర్ ప్యాక్డ్ యాక్షన్ పెర్ఫార్మెన్స్‌తో అందరి ప్రశంసలు అందుకున్నాడు. నాగబంధం చిత్రంలో విరాట్ కర్ణ లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఇందులో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తున్నారు. జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్.అవినాష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మెగాస్టార్ చిరంజీవి ముహూర్తం షాట్‌కి క్లాప్‌కొట్టారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కి అజయ్ భూపతి దర్శకత్వం వహించారు. ఆసియన్ సునీల్ స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందచేశారు. అభిషేక్ నామా డివైన్, అడ్వంచర్ ఎలిమెంట్స్‌తో కూడిన పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను రాశారు. తిరువనంతపురంలోని పద్మనాభస్వామి ఆలయంలో నిధి, పూరీ జగన్నాథ ఆలయంలో తరనన భండార్‌ను తెరిచిన తర్వాత గుప్త నిధుల అంశం దేశంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రతిష్టాత్మకమైన హై బడ్జెట్ ప్రాజెక్ట్ మేజిక్, మిస్టరీ, అడ్వెంచర్ జర్నీని ప్రామిస్ చేస్తోంది. పాన్ ఇండియా మూవీ నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో ఏకకాలంలో విడుదల కానుంది. ఈ నెల 23న రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. లాంచింగ్ ఈవెంట్‌లో హీరో విరాట్ కర్ణ మాట్లాడుతూ, చిరంజీవి వచ్చి మమ్మల్ని బ్లెస్ చేసినందుకు చాలా



హ్యాపీగా ఫీలవుతున్నాను. సినిమా చాలా మంచిగా వస్తుందని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత కిషోర్ అన్నపురెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చిరంజీవి ఈ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉంది. మాకు చాలా పాజిటివ్ ఎనర్జీ వచ్చింది. అక్టోబర్‌లోనే షూటింగ్ స్టార్ట్ చేస్తున్నాము అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాగబంధం ఇంట్రో వీడియో రిలీజ్ చేసినప్పుడే ఈ సినిమా ఎంత అద్భుతంగా ఉంటుందో అందరికీ అర్థమై ఉంటుంది. అభిషేక్ నామా ఈ సినిమాని చాలా అద్భుతంగా రూపొందిస్తున్నారు. కిషోర్ చాలా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. విరాట్‌తో ఫస్ట్ టైం వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అభిషేక్‌కి థాంక్యూ. త్వరలోనే మరిన్ని అప్‌డేట్‌తో మీ ముందుకు వస్తాం అన్నారు. తారాగణం: విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్ అవినాష్ తదితరులు.

# గ్రాండ్‌గా 'నానిఓదెల 2' లాంచ్

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ హిట్ దసరా తర్వాత హైలీ యాంటిసిపేటెడ్ సెకండ్ కొలబరేషన్ కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ నిర్మాత సుధాకర్ చెరుకూరితో మళ్లీ చేతులు కలిపారు. నానిఓదెల2 స్టన్నింగ్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్ దసరాకి 100 రెట్లు ఇంపాక్ట్‌ని క్రియేట్ చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు నాని ఇటీవలే చెప్పారు. దసరా పలు అవార్డులను అందుకోవడం, హ్యూజ్ పాపులారిటీని సాధించడంతో, ఈ పాన్ ఇండియా చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేకర్స్ దసరా శుభ సందర్భంగా సినిమాని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. శ్రీకాంత్ ఓదెల మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో నానిని ప్రెజెంట్ చేసే గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ఆకట్టుకునే, లార్జర్ దెన్ లైఫ్ కథని రూపొందించారు. మోస్ట్ ఫెరోషియస్ పాత్ర కోసం నాని మేకోవర్‌కి సిద్ధంగా ఉన్నారు. పాషనేట్ ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



సక్సెస్ ఫుల్ అండ్ డైనమిక్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ నానికి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా కానుంది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ స్టోరీ టెల్లింగ్, ప్రొడక్షన్ క్వాలిటీ, టెక్నికల్‌గా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు.

# డిసెంబర్ 20న 'సారంగపాణి జాతకం'

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై ఆ సంస్థ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న సినిమా సారంగపాణి జాతకం. ఇందులో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. జెంటిల్ మన్, సమ్మోహనం వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న హ్యాట్రిక్ చిత్రమిది. ఈ సినిమా విడుదల తేదీని వెల్లడించారు. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, డిసెంబర్ 20, మా సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాం. సెప్టెంబర్ మొదటి వారంలో చిత్రీకరణ అంతా పూర్తి చేశాం. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు కూడా తుదిదశకు చేరుకున్నాయి. అతి త్వరలో ఫస్ట్ కాపీ రెడీ అవుతుంది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసి క్రిస్మస్ సెలవుల్లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. ఇటీవల కొన్ని సన్నివేశాలు, ఫుల్ రష్ చూశా. నాకు ఎంతో సంతృప్తి కలిగింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్య రస చిత్రం మా సారంగపాణి జాతకం. మోహనకృష్ణ ఇంద్రగంటితో ఇంటిల్లిపాది నవ్వుకునే వినోదాత్మకంగా తీస్తుండడం మాకు ఆనందంగా ఉంది. మా సంస్థలో సారంగపాణి జాతకం గుర్తుండిపోయే సినిమా అవుతుంది అని అన్నారు.



ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడినడ, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం.




# రామ్ పోతినేని హీరోగా 'ఉస్తాద్'

'ఉస్తాద్' రామ్ పోతినేని హీరోగా అగ్ర నిర్మాత సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్న చిత్రానికి రంగం సిద్ధమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో అగ్ర హీరోలతో పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు నిర్మిస్తున్న మైత్రి సంస్థ రామ్ పోతినేనితో ఫస్ట్ ఎటెంప్ట్‌గా ఓ ఇంట్రస్టింగ్ ప్రాజెక్టు చేస్తోంది. నవీన్ పోలిశెట్టితో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా డైరెక్ట్ చేసి, ఘన విజయం అందుకున్న దర్శకుడు మహేష్ బాబు దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందనుంది. విజయదశమి సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. హీరోగా రామన పోతినేనికి ఇది 22వ చిత్రం. నవంబర్ నుంచి చిత్రీకరణ మొదలు పెడతామని, రామ్



పోతినేనితో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉందని, హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీ టెల్లింగ్‌తో ఈ చిత్రం వుంటుందని నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ తెలిపారు. కథానాయిక, ఇతర తారాగణం, సాంకేతిక బృందం వివరాలు త్వరలోనే ప్రకటించనున్నారు.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై 'కోహినూర్ వజ్రం'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో సినిమా వస్తుందంటే చాలు, అది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది అనే అభిప్రాయానికి తెలుగు ప్రేక్షకులు వచ్చేశారు. వీరి కలయికలో వచ్చిన డిజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు బ్లాక్ బస్టర్‌లుగా నిలిచి సంచలనాలు సృష్టించాయి. ఇప్పుడు చారిత్రాత్మక హాట్రిక్‌ని అందించడం కోసం ఈ అద్భుతమైన కలయికలో ముచ్చటగా మూడో సినిమా రాబోతోంది. విజయదశమి శుభ సందర్భంగా, భారతీయ సినిమా చరిత్రలో ఇంతవరకు ఎవరూ ఊహించని కథాంశంతో సినిమా చేస్తున్నట్లు సాహసవంతమైన ప్రకటన చేశారు నిర్మాతలు. కోహినూర్ వజ్రాన్ని తిరిగి తీసుకురావడం అనే సంచలన కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. వైవిధ్యమైన కథలు, పాత్రల ఎంపికతో అనతికాలంలోనే తనదైన కల్ట్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నారు సిద్ధూ. ఇప్పుడు ఆయన తన తదుపరి చిత్రం కోసం ప్రతిభగల దర్శకుడు రవికాంత్ పేరెపుతో చేతులు కలిపారు. ప్రతిభావంతుడైన రచయిన-దర్శకుడు రవికాంత్ పేరెపు క్షణం వంటి కల్ట్ థ్రిల్లర్‌ను అందించారు, సిద్ధు జొన్నలగడ్డతో కృష్ణ అండ్ హిజ్ లీల అనే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను రూపొందించారు. ఇప్పుడు సిద్ధూ-రవికాంత్ కలిసి సరికొత్త కథాంశంతో సోషియో-ఫాంటసీ డ్రామాతో వస్తున్నారు. భద్రకాళి మాత మహిమగా నిలిచిన ఐకానిక్ కోహినూర్, వజ్రం సామ్రాజ్యవాదుల చేతికి చిక్కింది. కోహినూర్ వజ్రాన్ని తిరిగి మూలాల్లోకి తీసుకురావడానికి యువకుడు సాగించే చారిత్రాత్మక ప్రయాణంగా ఈ చిత్రం రూపొందనుంది. కోహినూర్‌ను తిరిగి తీసుకురావడం అంత తేలికైన పని కాదు. కథాంశమే కాదు, కథాకథనాలు కూడా ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉండబోతున్నాయి. న్యాయంగా మనకు చెందాల్సిన వజ్రాన్ని తిరిగి తీసుకొచ్చి, శతాబ్దాల నిరీక్షణకు ముగింపు కలికి, చరిత్ర సృష్టించడానికి మన స్టాక్‌బాయ్ సిద్ధంగా ఉన్నాడు. విభిన్నమైన, ప్రత్యేకమైన కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం 2026 జనవరిలో థియేటర్లలో అడుగుపెట్టనుందని, ఈ చిత్రంతో మరో ఐకానిక్



థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్‌ను అందిస్తామని నిర్మాతలు వాగ్దానం చేస్తున్నారు. ఈ సినిమాని అత్యంత భారీ స్థాయిలో, ప్రపంచస్థాయి సాంకేతిక విలువలతో భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# 'పలికే బంగారమా..' సాంగ్ రిలీజ్

చాట్ బస్టర్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన మధుర ఆడియో మ్యూజిక్ లవర్స్ ఫేవరేట్ ఆడియో లేబుల్‌గా పేరు తెచ్చుకుంది. సంగీత ప్రియులను మరింతగా ఆకట్టుకునేందుకు మధుర ఆడియో ఒరిజినల్స్ సాంగ్స్ రూపొందిస్తోంది. ఈ క్రమంలో అరవింద్ కృష్ణ, శోభిత రానా జంటగా పలికే బంగారమా అనే సాంగ్‌ను మన ముందుకు తీసుకొచ్చింది. ఈ పాటకు శ్వేత పివిఎస్ డైరెక్షన్ చేశారు. టాలెంటెడ్ కంపోజర్ ప్రయదర్శన్ బాలసుబ్రహ్మ ణియన్ స్వరపర్చగా, బాలవర్ధన్ బ్యూటిఫుల్ లిరిక్స్ అందించారు. దినకర్ కల్వల ఆకట్టుకునేలా పాడారు. పలికే బంగారమా పాటను దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. పాట చాలా బాగుందని ప్రశంసించిన



ఆయన సాంగ్ టీమ్‌కు తన బ్లెస్సింగ్స్ అందచేశారు. పలికే బంగారమా అని ప్రియుడు తనను పిలవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. తరిమే ఆలోచన, ఉరిమే ఆలాపనా, ఒదిగే నా మనసున, గురుతై నిలిచే, కలిగే సమయంలో నువ్వే ఎదురై నిలబడితే నాలో మొదలవుతుందే కంగారే..ఉంటే నీ వెంటే ఏదీ గురుతే రాదంటా నాకే..ఏమవుతుందో నాకే..పలికే బంగారమా, కులుకే సింగరమా అంటూ గ్రేట్ లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట.

# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' టీజర్ విడుదల

కార్తికేయ 2 చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ఇప్పుడు పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంటోన్న విషయం విదితమే. అందులో భాగంగా నిఖిల్ కథానాయకుడిగా వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వంలో నటిస్తోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో. స్వామి రారా, కేశవ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా కావడంతో సినిమాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో దసరా సందర్భంగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో నిఖిల్ రిషి అనే పాత్రలో కనిపించనున్నారని టీజర్ చేస్తుంటే తెలుస్తోంది. తనకు హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు మధ్య లవ్ ట్రాక్, వారి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది. అలాగే ఇద్దరి మధ్యలో తెలియని మరో సీక్రెట్ లవ్ స్టోరీ ఏదో ఉందనే క్యూరియాసిటీ కూడా కలుగుతోంది. అదే హీరోయిన్ దవ్యాంశ కౌశిక్. అసలు వీరి ముగ్గురు మధ్య లవ్ ట్రాక్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే. అలాగే టీజర్‌లోని యాక్షన్ ఎలిమెంట్స్ ఆసక్తికరంగా ఆకట్టుకుంటున్నాయి. గూజ్ బమ్స్ తెప్పించే చేజింగ్ సన్నివేశాలు, కథలోని కీలక మలుపులు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో ఒక యాక్షన్ ప్యాక్డ్ మూవీ అని రివీల్ చేస్తోంది. దీపావళి సందర్భంగా సినిమాను నవంబర్ 8న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, చక్కటి కామెడీ, రొమాన్స్ సహా అన్నీ అంశాలతో సినిమా రూపొందింది. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది. ఈ సారి నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ పక్కా అని తెలుస్తుంది.



# వాళ్లకి మనమే నేర్పాలి..



పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్యపుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లిదండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి. డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు. నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి. ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయ మందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది. పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి. చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనోఅలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం. అసలు తాము చేసిన తప్పేంటో తెలిమయక సతమతమవుతుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్యలుండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు. సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్రభావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు. □

# ఇన్సులిన్ వయాల్స్ కోసం..



మధుమేహులు రోజూ నిర్ణీత సమయాల్లో ఇన్సులిన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వృత్తి ఉద్యోగాల రీత్యా బయటికి వెళ్లే వారు, దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు ఇన్సులిన్ వయల్స్‌ని వెంట ఉంచుకోవడం కష్టమే! ఎందుకటే వీటినిఎప్పుడూ చల్లటి ప్రదేశంలో/ ఫ్రిజ్‌లో భద్రపరచాల్సి ఉంటుంది. ఆ ఆప్షన్ ప్రయాణాల్లో, పనిచేసే చోట ఉండకపోవచ్చు. తన తండ్రి పనిచేసే సంస్థలో ఇలాంటి సదుపాయం లేక ఆయన పడే కష్టాల్ని దగ్గర్నుంచి గమనించింది కోమల్ పండా. దీనికి పరిష్కారంగా ఆమె రూపొందించిన ఓ పోర్టబుల్ పరికరం తాజాగా ఆమెకు అంతర్జాతీయ పురస్కారం తెచ్చిపెట్టింది. ఈ ఏడాదికిగాను భారత్ తరపున 'జేమ్స్ డైసన్ అవార్డు' గెలుచుకున్న ఈ ఇండస్ట్రియల్ డిజైనర్ స్ఫూర్తి తెలుసుకుందాం.

22 ఏళ్ల కోమల్‌ది హరియాణాలోని కురుక్షేత్ర. ప్రస్తుతం రియాణాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో నాలుగో సంవత్సరం చదువుతోన్న ఆమె. తన సృజనాత్మకత`తో కొత్త కొత్త ప్రయోగాలు చేస్తుంటుంది. ఆయా సమస్యలకు కొత్త పరికరాలతో పరిష్కారం చూపే దిశగా ఆలోచనలు చేస్తుంటుంది. ఈ నక్రమంలోనే మధుమేహంతో బాధపడు తోన్న తనతండ్రి కోసం ఓ పరికరాన్ని అభివృద్ధి చేసిందామె. పూటపూటకీ ఇన్సులిన్ తీసుకొనే తన తండ్రి.. ఇన్సులిన్ వయల్స్‌ని తన వెంటే ఉంచుకునేందుకు వీలుగా 'నోవోక్యారీ' అనే పోర్టబుల్ పరికరాన్ని రూపొందించింది కోమల్.

**ఆ సౌకర్యం లేకపోవడంతో..** మా నాన్నకు మధుమేహం ఉంది. తను మా ఇంటికి దగ్గర్లోని ఓ స్టీల్ ఫ్యాక్టరీలో పనిచేస్తారు. అయితే మధుమేహం కారణంగా ఆయన మూడు పూటలా భోజనానికి ముందు ఇన్సులిన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఉదయం, రాత్రి పూట ఇబ్బందేమీ లేదు కానీ మధ్యాహ్నం మాత్రం ఇన్సులిన్ తీసుకోవడానికి రోజూ ఇంటికి వచ్చి హడావిడిగా ఇంజెక్షన్ తీసుకొని భోజనం చేసి వెళ్లేవారు. నా చిన్నప్పట్నుంచి తను ఇలా ఉరుకులు పరుగులు పెట్టడం, కష్టపడడం కళ్లారా చూశాను. అలాగని ఇన్సులిన్ వయల్స్ తన వెంట ఉంచుకునే సదుపాయం లేదు. ఎందుకంటే వాళ్ల కంపెనీలో రిఫ్రిజిరేటర్ సౌకర్యం లేదు. పోనీ ఐస్‌ప్యాక్స్‌లో పెట్టి తీసుకెళ్దామంటే. అవీ ఎంతో సేపు చల్లగా ఉండవు. ఇవన్నీ చూశాకే ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం కనుక్కోవాలనిపించింది. అయితే ఆర్థ్రైటిస్, హార్మోన్ల చికిత్సలు తీసుకునే వారు కూడా ఇలా మందుల స్టోరేజీ విషయంలో మా నాన్నలాంటి సమస్యలే ఎదుర్కొన్నట్లు చిన్న రీసెర్చ్‌లో భాగంగా తెలుసుకున్నా. ఇవే నోవోక్యారీ పరికరం రూపొందించేందుకు ఊతమిచ్చాయి. అంటోంది కోమల్.

**.ఎలా పనిచేస్తుందంటే.. ? ......**
సాధారణంగా ఇన్సులిన్ వంటి కొన్ని రకాల మందుల్ని 2-8 డిగ్రీల ఉష్ణోగ్రత వదద భద్రపరచాల్సి ఉంటుంది. లేదంటే మందులు వాటి సామర్థ్యాన్ని కోల్పోతాయి. అయితే ఇంట్లో ఉంటే మందుల్ని ఫ్రిజ్‌లో పెట్టుకోవచ్చు. మరి, ప్రయాణా ల్లోనూ ఈ సదుపాయాన్ని అందిస్తూ సులభంగా క్యారీ చేసేలా నోవోక్యారీని అభివృద్ధి చేసినట్లు చెబుతోంది కోమల్. 'నోవోక్యారీ అనేది పోర్టబుల్ కూలింగ్ పరికరం. పెల్టియర్ చిప్ టెక్నాలజీని ఆధారంగా చేసుకొని సాంకేతికంగా నిరూపితమైన బీర్/వ్యాక్సిన్ కూలర్స్ పద్ధతుల స్ఫూర్తితో ఈ పరికరాన్ని రూపొందించాను. అరచేతిలో ఇమిడిపోయే పవర్‌బ్యాంక్ మాదిరిగా ఉంటుంది డివైజ్. ఇందులో బుల్లెట్ తరహా కార్ట్రిడ్జ్‌లు ఉంటాయి. ఇవి నిత్యం 5 డిగ్రీల ఉష్ణోగ్రతను మెయింటెయిన్ చేయడంలో తోడ్పడతాయి. వీటి మధ్యలో ఇన్సులిన్ వయల్స్ ఇతర మందులు అమర్చుకునే



సదుపాయం ఉంటుంది. ఇక ఇందులో ఉండేకూలింగ్ ఫ్యాన్లు పరికరమంతా చల్లగా ఉండేందుకు దోహదం చేస్తాయి. అంతేకాదు..
ఈ నోవోక్యారీలో మందులతో పాటు ఇంజెక్షన్ సూదులు, ఆల్కహాల్ ప్యాడ్స్..వంటివీ అమర్చుకునేంత ఖాళీ స్థలం ఉంటుంది. వాతావరణ మార్పులతో సంబంధం లేకుండా మధుమేహులు, ఇతర వ్యాధిగ్రస్థులు తమ మందుల్ని సురక్షితంగా, సులభంగా తీసుకెళ్లగలిగేలా ఈ పరికరాన్ని అభివృద్ధి చేశాను. అంటోన్న ఈ యంగ్ డిజైనర్ తానుఅభివృద్ధి చేసిన పరికరాన్ని మధుమేహుల నేస్తంగా అభివర్ణిస్తోంది.

**ప్రతిభకు పురస్కారం...** తన ప్రతిభ, సృజనాత్మకతతో మధుమేహుల కోసంరూపొందించిన ఈ నోవోక్యారీ పరికరం కోమల్‌కు తాజాగా ప్రతిష్ఠాత్మక అవారునడ తెచ్చి పెట్టింది. ఏటా నిర్వహించే 'అంతర్జాతీయ డిజైన్ పోటీ'లో పాల్గొని గెలుపొందిన వారికి 'జేమ్స్ డైసన్ పురస్కారా'న్ని అందిస్తారు. ఇలా ఈ ఏడాదికిగాను భారత్ తరపున 'జాతీయ విజేత'గా ఈ అవారునడ దక్కించుకుంది కోమల్. ఈ సారి భారత్ నుంచి మూడు ఇన్నోవేటివ్ డిజైన్లు పోటీ పడగా.. అందులో కోమల్ రూపొందించిన నోవోక్యారీకి విజయం దక్కింది. దీంతో రూ.5 లక్షల ప్రైజ్‌మనీని అందుకోనుందామె. అయితే మొత్తం 30 దేశాల నుంచి యంగ్ ఇన్నోవేటర్లు ఈ పోటీలో పాల్గొని.. ఆయా దేశాల జాతీయ విజేతలుగా నిలిచారు. త్వరలోనే వీళ్లంతా అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడనున్నారు. ఇందులో మన దేశం తరపున కోమల్ పాల్గొననుంది. అంతిమంగా ఫైనల్ విజేతకు రూ.31.4 లక్షల ప్రైజ్‌మనీ దక్కనుంది. ప్రస్తుతం ఈ తుది పోటీపై కన్నేసిన కోమల్.. భవిష్యత్తులో నలుగురికీ ఉపయోగపడేలా ఇలాంటి మరిన్ని పరికరాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానంటోంది. □

# పాలకు ప్రత్యామ్నాయాలు !



వారికి ఇది చక్కటి ఆహారం అంటున్నారు నిపుణులు.

**ఓట్స్‌పాలు –** ముడి ఓట్స్ లేదా ఓట్‌మీల్‌ను నీటితో కలిపి వీటిని తయారుచేస్తారు. క్రీమీగా ఉండే ఈ పాలు రుచికి కాస్త తియ్యగా ఉంటాయి. ఈ పాలలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు. పాల ప్రత్యామ్నాయాలన్నింటి లోకెల్లా ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని చెబుతున్నారు నిపుణులు.

సోయాపాలు – సోయా బీన్స్ నుంచి తయారయ్యే ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. ఆవు పాలతో సమానమైన పోషకాల్ని ఈ పాల నుంచి పొందచ్చంటున్నారు.

**కొబ్బరి పాలు –** పచ్చి కొబ్బరి నుంచి తీసిన ఈ పాలు చిక్కగా, క్రీమీగా ఉంటాయి. మంచి కొవ్వులు, విటమిన్ 'సి' పుష్కలంగా లభించే ఈ పాలలో క్యాలరీలు చాలా తక్కువ! అందుకే బరువు తగ్గాలనుకునే

**బియ్యపు పాలు –** మిల్లులో ఆడించిన బియ్యం, నీళ్లు.. ఈ రెండూ కలిపి ఈ పాలను తయారుచేస్తారు. ఆవు పాల కంటే పల్చగా ఉండే ఈ పాలు తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. మాంగనీస్, సెలీనియం.. వంటి యాంటీ ఆక్సిడెంట్ల మిళితమైన ఈ పాలు అన్ని రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి. తద్వారా రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాదు.. క్యాన్సర్ల ముప్పును తగ్గించడం లోనూ ఈ పాలు శ్రేష్ఠమని నిపుణులు చెబుతున్నారు. నట్ మిల్క్–బాదం, పల్లీలు, హేజల్‌నట్స్, జీడిపప్పు.. మొదలైన గింజ ధాన్యాలతో తయారుచేసిన పాలు కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉండడంతో పాటు క్యాల్షియం, విటమిన్ 'డి', విటమిన్ 'బి 12' వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండె సమస్యల ముప్పును తగ్గించి ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. □

# ఇంట్లో ఈగల బెడదా?



ఈ కాలంలో ఇంట్లో ఈగల బెడద మొదలవుతుంది. డైనింగ్ టేబుల్, వంటగట్టు మీద, గచ్చుపైనా, పెంపుడు జంతువుల చుట్టూ వాలి ఇబ్బంది పెడుతుంటాయి. దీనినుంచి బయట పడాలంటే ఈ కింది చిట్కాలను పాటిం చేయం డి.

రెం డు నిమ్మ చెక్కలను లీటరు వేడినీటిలో వేసి మరిగించాలి. ఆపై దానికి కొన్ని చుక్కల రోజ్‌మేరీ నూనెను కలిపి ఒక స్ప్రేబాటిల్లో పోసుకోవాలి. ఈగలు ఉన్నచోట చల్లితే సరి సమస్య పోవడమే కాదు పరిమళాలూ వెదజల్లు తాయి. కప్పు నీటికి, రెండుకప్పుల వెనిగర్, అరకప్పు నిమ్మరసం కలిపి ఇంట్లోనే ఈగల మందునూ తయారు చేసుకోవచ్చు. వచ్చేవి వేసవి సెలవులు. చిన్నపిల్లలు ఉంటే ఆహారపదార్థాలు కింద పడకుండా తినరు. సోఫా, కార్పెట్లు ఇలాఎక్కడ బడితే అక్కడ పడేస్తారు. వీటిని శుభ్రం చేయడమూ కష్టమే. ఇలాంట ప్పుడు వంటసోడాను వీటిపై చల్లి మందపాటి బ్రష్‌తో రుద్ది, కొద్దిసేప య్యాక దులిపేయాలి. దీంతో కంటికి కనిపించని ఈగల గుడ్లు కూడా తొలగి పోతాయి. □

# మొక్కలకు చీమలా?



చీమలు ఇంట్లో ఉండే ఆహారపదార్థాల చుట్టూ చేరి చిరాకు పెడు తుంటాయి. ఇంతేకాకుండా తోటలో మొక్కలపై చేరి వాటికీ హాని చేస్తాయి. వీటి బెడద తగ్గించే **చిట్కాలివి...**

**బేకింగ్ సోడా...** వంటగదిలో దొరికే బేకింగ్ సోడాతో చీమలను రాకుండా చేయొచ్చు. వేపనూనెలో స్పూన్ బేకింగ్ సోడా వేసి రెండింటినీ కలిపి చీమలు ఉండే ప్రదేశంలో రాయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలకు పట్టిన చీమలు పోతాయి. వైట్ వెనిగర్ వైట్ వినెగర్, నీళ్ల సమాన పరిమాణంలో తీసుకుని సీసాలో పోసు కోవాలి. దీన్ని ఇంటి తోటలోని మొక్కల దగ్గర చేరిన చీమలపై పిచికారీ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ నటిని పిచికారీ చేయం వల్ల చీమలు పోతాయి.

**నిమ్మరసంలో..** సిట్రస్ వాసన చీమలను అరికట్టడానికి సాయ పడుతుంది. లీటరు నీటిలో రెండు చక్కల లవంగ నూనె, కాస్త నిమ్మరసం కలిపి మొక్కలపై స్ప్రే చేసేనత ఈ వాసనకు చీమలు పారిపోతాయి. □

# ఆర్థికంగా అడుగేయండి..



ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట. ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది. కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుంటే దూబారాకి చోటుండదు.

అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పెట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు. ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిష్యత్తులో సొంతింట్లు, స్థలం వంటివిప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.

నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. □

# ఉపయోగపడే బహుమతులు ఇస్తే..

ఆత్మీయులకీ, అయినవారికీ బహుమతులు ఇస్తుంటాం కదా! ఏదో ఒకటి ఇవ్వడం కాకుండా.. అవతలివారికి ఉపయోపడేవి ఇస్తే బాగుంటుంది. అందుకే.. వీటిని ఓసారి చూసేయండి.



**మసాజ్ గన్ :** ఇల్లు, ఆఫీస్ పని. పిల్లలతో తరచూ అలసిపోతుంటాం. ఆపై ఒళ్లు నొప్పులు, ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించే పరికరమే మసాజ్‌గన్. ఇది వైబ్రేషన్స్ సాయంతో శరీరంలో రక్తప్రసరణను పెంచుతుంది. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే దీనిని సూచించిన మేరకు మాత్రమే ఉపయోగించాలి. అమ్మ, అమ్మమ్మల్లాంటి వారికి మంచి బహుమతి.

**ఎయిర్ ప్యూరిఫయర్ :** వైరస్‌లు, కాలుష్యం దాడిచేస్తుంటే ఎప్పుడు ఏ అనారోగ్యం వస్తుందో తెఇయదు. మీరు బహుమతి ఇవ్వాలనుకుంటున్న వ్యక్తికి ఆరోగ్యం ఎక్కువగా ఉంటే ఎయిర్ ప్యూరిఫయర్‌ని ఎంచుకోండి. ఇవి అలర్జీలకు కారణమయ్యే సూక్ష్మక్రిములని, గాల్లోని ఇతర కాలుష్య కారకాలనీ వడకట్టేస్తాయి. ఈ ఏడాది ఎక్కువమంది ఆసక్తి చూపించిన వాటిల్లో ఇవే ఎక్కువ అట.



**మినీ ఎలక్ట్రిక్ కుక్కర్ :** మీ స్నేహితురాలు ఉద్యోగిని. సమయం సరిపోక ఇబ్బంది పడుతోంది. అలాంటి అమ్మాయికి సరిగ్గా సరిపడే కానుక ఈ బుజ్జి కుక్కర్. దీన్లో అన్నంతోపాటు నూడుల్స్, పాస్తా ఉడికించుకోవచ్చు. బిర్యానీ కూడా వండేసుకోవచ్చు. ఇందుకు వీలుగా స్టీల్‌గ్రిల్, బౌల్, స్టీమ్‌పాట్ వంటివి ఉంటాయి. వండుకొనే సమయాన్నే కాదు, శ్రమనూ తగ్గిస్తుంది.



**ఫిట్‌నెస్ ట్రాకర్ :** కొత్త నిర్ణయాలు మనం చేసుకొనే తీర్మానాల్లో ముందుండేది బరువు తగ్గడమేగా. మీ స్నేహితురాళ్లలో ఎవరైనా ఫిట్‌నెస్ అభిమానులుంటే వాళ్లకోసం ఈ మెటల్ చెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్‌ని బహుమతిగా ఇవ్వండి ఇది వ్యాయామ వివరాలు అందివ్వడంతోపాటు స్టైలిష్ లుక్‌నీ ఇస్తుంది.

**మగ్ :** వేడివేడిగా తాగితేనే కాఫీ రుచి తెలుస్తుంది అనుకొనే కాఫీ ప్రియుల సంఖ్య తక్కువేం కాదు. అలాంటి కాఫీ లవర్స్ మీ ఆత్మీయుల జాబితాలో ఉన్నారా? అయితే వారికి ఉపయోగపడే పరికరమే ఈ టెంపరేచర్ మగ్. యాప్ సాయంతో పనిఏసే ఈ పరికరం ఛార్జింగ్‌తో పనిచేస్తుంది కాఫీ వేడెక్కాక దానంతట అదే ఆఫ్ అవుతుంది. దీని శుభ్రతా సులభమే. □



# జీవుడు, దేవుడు ఒకరే



సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనారహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అంత సుల భం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభా వితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుప యోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయగర్వితుడ య్యాడు. తర్వాత నిజా నిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకు న్నాడు. ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగు తుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరే నన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వ వ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొలకెత్తు తుంది. ఆదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. □

ఆధ్యాత్మికం

# ఓట్స్ వడలు



ఓట్స్‌తో చేసే మసాలా వడలు పిల్లలు చాలా ఇష్టపడతారు. నేను చేస్తే మెత్తగా వచ్చాయి. కరకలాడుతూ మరింత రుచిగా ఉండేందుకు కొన్ని చిట్కాలు తెలుసుకుందాం.

మన తెలుగు వారి ఇళ్లల్లో తరచూ చేసే మసాలా వడల్లా ఉత్తరాదివాళ్లు ఓట్స్ మసాలా వడ చేస్తారు. ఇవి తక్కువ నూనె పీలుస్తాయి. కనుక ఆరోగ్యానికి మంచిది.

2. శనగపప్పును ఎక్కువగా నానబెట్టకూడదు. రెండు గంటలు నానితే 80% నాని, మిగిలింది పలుకుగా ఉంటుంది. అలా ఉంటేనే వడలు కరకరలాడతాయి.
3. పప్పును బరకగా రుబ్బి.. అందులో ఓట్స్, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి.
4. ఎక్కువ నీళ్లు పోయకుండా.. అవసరం మేరకు చెంచాతో కొద్ది కొద్దిగా పోస్తూ..పిండిని గట్టిగా కలపాలి. వడలు సరిగా రాకుండా.. పొడిపొడిగా అయిపోతుంటే ఇంకొన్ని నీళ్లు పోయండి.
4. ముందు హైఫ్లేమ్ మీద నూనెను కాగనివ్వాలి. సలసలా కాగిన తర్వాత.. వడలు వేసి మంటను కాస్త తగ్గించి..ఎర్రగా వేయించాలి. ఇలా చేసేనత బయట కరకరలాడుతూఏ లోపల చక్కగా ఉడికి.. ఎంతో రుచిగా ఉంటాయి. □




# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై భారత్ స్కెచ్

## భారత్-ఎ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్

## నవంబరు 22 నుండి పెర్త్‌లో మ్యాచ్ ప్రారంభం



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై టీమిండియా దృష్టిసారించింది. ఈ ట్రోఫీని కైవసం చేసుకునేకునేందుకు భారత్ సేన సిద్దమవుతోంది. గవాస్కర్ ట్రోఫీలో టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వడానికి ఆస్ట్రేలియా జట్టు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. వరుసగా రెండు సార్లు భారత్ చేతితో స్వదేశంలో ఓటమిని చవిచూసిన నేపథ్యంలో కంగారూ జట్టు ఇప్పటికే ఒత్తిడితో ఉంది. ఇదే సమయంలో నవంబరు 22 నుండి పెర్త్‌లో జరిగే మ్యాచ్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు మెన్ ఇన్ బ్లూ ప్రత్యేక మ్యాచ్ ఆడనుంది. ఇది ఆస్ట్రేలియా గడ్డపై మాత్రమే నిర్వహించనున్నారు. నిజానికి సిరీస్‌కు సన్నద్దం కావడానికి భారత్ జట్టు ప్రక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సేన భారత్-ఎ తో తలపడనుంది. సీనియర్ భారత్ జట్టు ఆస్ట్రేలియా చేరుకోవడానికి కొద్ది రోజుల ముందు ఇండియా-ఎ జట్టు కూడా అక్కడు వెళ్ల నుంది. ఈ జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించనున్నాడు. టీమిండియాతో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు భారత్-ఎ జట్టు ఏర్పాట్లు చేసింది. ఈ సిరీస్ ఆడిన తర్వాత కొన్ని రోజులు అక్కడే ఉంటుంది. ఇరు జట్ల మధ్య ఈ మ్యాచ్ నవంబరు 15 నుండి 17 మధ్య జరుగుతుంది. ఇక ఈ నెల 31 నుండి నవంబరు 3 వరకూ గ్రేట్ బారియర్ రీఫ్ ఎరీనాలో ఇండియా-ఎ కు, ఆస్ట్రేలియా-ఎ కు మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత నవంబరు 7 నుండి 10వ తేదీ మధ్య మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో రెండవ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి భారత జట్టును ప్రకటించేందుకు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. కాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకోవడంలో భాతర్ జట్టు విజయవంతం అయింది. ఆ తర్వాత ఆతిధ్య జట్టు టీ20 సిరీస్‌లో కూడా 3-0 తేడాతో గెలుపు సాధించింది. ఇప్పుడు రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతోంది. ఈ నెల 16వ తేదీ నుండి బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో ఈ టెస్టు సిరీస్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండో ఖ్యాచ్ ఈ నెల 24 నుండి 28 మధ్య పూణెలో జరగనుంది. కాగా మూడో, చివరి టెస్టు నవంబరు 1 నుండి 5వ తేదీ వరకూ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. దీని తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాలో పర్యటించి 4 టీ20 మ్యాచ్‌లు ఆడి, అక్కడి నుండి ఆస్ట్రేలియాకు బయలు దేరుతుంది.



## 5 వికెట్ల తేడాతో లంకపై వెస్టిండీస్ ఘన విజయం

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. 180 పరుగుల లక్ష్యాన్ని కరేబియన్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్‌లో ఛేదించింది. లక్ష్య ఛేదనలో విండీస్ ఓపెనర్ల బ్రాండెన్ కింగ్, ఈవెన్ లూయిస్ హాఫ్ సెంచరీలతో మెరిశారు. 22 బంతులు ఎదుర్కొన్న కింగ్ 11 ఫోర్లు, 1 సిక్స్‌లతో 63 పరుగులు చేయగా, లూయిస్ 28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేశాడు. శ్రీలంక బౌలర్లలో మతీషా పతిరానా 2 వికెట్లు పడగొట్టగా, హసరంగా, మెండిస్, ధీక్షణ చెరో వికెట్ సాధించారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కెప్టెన్ అసలంక 59 పరుగులు, 9 ఫోర్లుతో టాప్ స్కోరర్‌గా నిలువగా, కమిందు మెండిస్ 51 పరుగులతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు,అల్జారీజోషఫ్, షెమర్ జోషఫ్, మోటీ, స్ప్రింగర్ తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 టెస్టు ఈ నెల 15వ తేదీన దంబుల్లా వేదికగానే జరగనుంది.

## టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌లో భారత్‌కు మూడు కాంస్యాలు

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ప్యాడ్లర్లు మూడు కాంస్యాలతో మెరిశారు. కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఈ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మహిళల డబుల్స్ సెమీస్ పోరులో భారత్ ప్యాడ్లర్లు ఐహిక ముఖర్జీ, సుదీర్థ ముఖర్జీ ద్వయం 4-11, 9-11, 8-11తో జపాన్‌కు చెందిన మివా హారిమొటో, మియు కిహారాచేతిలో ఓడి కాంస్యంతోసరిపెట్టుకుంది. ఈ టోర్నీలో ఇది వరకే భారత్ మహిళల జట్లు మనికా బత్రా, ఐహిక మఖర్జీ, సుతీర్థ ముఖర్జీ చారిత్రాత్మక కాంస్యం నెగ్గగా, ఆచంట శరత్ కమాల్, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్‌తో కూడిన పురుషుల జట్టు సైతం కాంస్యం గెలిచిన విషం తెలిసిందే. కాగా 1972 నుండి ఈ టేబుల్ టెన్నిస్‌టోర్నమెంట్ జరుగుతుండగా, మహిళలటీమ్ ఈవెంట్‌లో భారత్ పతకం గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.



## పవర్ లిఫ్టింగ్‌లో హైదరాబాదీ అమ్మాయికి స్వర్ణం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం లభించింది. హైదరాబాదీ అమ్మాయి చాంప్ వైష్ణవి ఈ స్వర్ణ పతకాన్ని సాధించింది. దక్షిణాఫ్రికాలోని సన్ సిటీలోజరిగిన కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భాగంగా 84కిలోల విభాగంలో (స్కాట్, బెంచ్ ప్రెస్)లో ఈ పసిడి పతకాన్ని దక్కించుకుంది. సికింద్రాబాద్‌కు చెందిన వైష్ణవి 2021లో జరిగిన జాతీయ సబ్ జూనిర్ పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2022లో కేరళలోని సబ్ జూనియర్ క్లాసిక్స్‌లో బంగారు పతకాన్ని, ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

## నాయకత్వం వహించనున్న తిలక్ వర్మ

## 18 నుండి 8 దేశాల జట్ల మధ్య వార్

# ఆసియా కప్ కోసం భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** ఒమన్ వేదికగా జరగనున్న ఎమర్జింగ్ ఆసియా కప్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు ఖరారైంది. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు రైజింగ్ స్టార్, ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. జట్టులో యువ సంచలనం అభిషేక్ శర్మ, స్పిన్నర్ రాహుల్ చాహర్ భాగమయ్యారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అదరగొట్టిన యువ ఆటగాడు ఆయుష్‌బదోనీ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు చెందని రమన్‌దీప్ సింగ్ పంజాబ్ కింగ్స్‌కు చెందిన ప్రభ్ సిమ్రాన్ సింగ్, ముంబై ఇండియన్స్ ప్లేయర్ నేహాల్ వదేరా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్ సభ్యుడు అనుజ్ రావత్‌కు ఆసియా కప్‌లో ఆడే టీమిండియాలో చోటు దక్కింది. అండర్-19 ప్రపంచ కప్-2022లో అదరగొట్టిన ఆల్ రౌండర్ నిశాంత్ సింధుకు అవకాశం లభించింది. ఇక ఈ టోర్నీ ఈ నెల 18వ తేదీ నుండి మొదలు కానుంది. కాగా ఈ టోర్నీల మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. గ్రూప్-ఎ లో అఫ్ఘానిస్థా న్, బంగ్లాదేశ్, హాంగ్‌కాంగ్, శ్రీలంక ఉన్నాయి. గ్రూప్-బిలో భారత్, ఒమన్, పాకిస్థాన్, అమెరికా దేశాల జట్లు ఉన్నాయి. గ్రూప్‌లలో తొలి 2సాథనాలోలన నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుతాయి. ఇందులో భాగంగా ఈ నెల 25 నుండి సెమీస్, 27వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించిన ఎమర్జింగ్ ఆసియా కప్‌లో పాల్గొనే భారత్ ఏ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, అనుజ్ రావత్, ప్రభ్ సిమ్రాన్ సింగ్, నేహాల్ వదేరా, అన్షుల్ కాంబోజ్, హృతిక్ షోకిస్, అకీబ్ ఖాన్, వైభవ్ అరోరా, రసీక్ సలామ్, సాయి కిశోర్, రాహుల్ చాహర్ ఉన్నారు.


# వాణిజ్యం

## స్ట్రీమింగ్ రంగంపై అంబానీ ఫోకస్

**ముంబై, అక్టోబరు 14:** భారత్‌లో మార్కెట్ విలువపరంగా అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్. దేశంలోనే అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ దీనికి చైర్మన్‌గా ఉన్నారు. ఈ సంస్థ ఆయిల్, టెలికం, మీడియా, పవర్, న్యూఎనర్జీ, విండ్, రిటైల్ ఇలా ఎన్నో విభా గాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. ఇదివరకే అంబానీ తన వ్యాపార విభాగాల్ని తన సంతా నానికి అప్పజెప్పారు. రిలయన్స్ రిటైల్ బాధ్యతల్ని ఇషా అంబానీ చూస్తుండగా, రిలయన్స్ జియో బాధ్యతల్ని పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ, న్యూఎనర్జీ విభాగం అనంత్ అంబానీ చూస్తున్నారు. అయితే వీరి చేతుల్లోకి వెళ్లిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంకా దూకుడు పెంచింది. విస్తృతంగా పెట్టుబడులు పెడుతూ, పలు కంపెనీల్లో మెజార్టీ వాటాల్ని దక్కించుకుం టోంది. ముఖ్యంగా ఇషా దూకుడుతో రిటైల్ దూసుకెళ్తోంది.



ఇప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో పెద్ద కంపెనీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంబానీ డిజిటల్‌స్ట్రీమింగ్ వ్యాపారాల్ని మరింత ముందు కు తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. డిస్నీ హాట్ స్టార్ కొనుగోలు కోసం ఇప్పటికే అనుమతులు పొందగా, స్ట్రీమింగ్ రంగంపై అంబానీ దృష్టి మరింత పెరిగింది. ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడ క్షన్స్ కంపెనీలో కీలక వాటాదారుగా మారాలని చూస్తున్నట్లు రిపోర్ట్స్ వస్తున్నాయి. కరణ్‌జోహార్ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్, పూర్ అండ్ సన్స్, కల్ హో నా హో, కభీ ఖుషీ కభీ ఘుమ్, యే జవానీ హై దీవానీ వంటి హిట్ సినిమాలు తీసింది. అయితే రిలయన్స్ కంటెంట్ ప్రొడక్షన్ వ్యాపారంలో ముందుకెళ్లేందుకు ఈవాటా కొను గోలుకు దిగుతున్నట్లు తెలుస్తోంది. డీల్ విలువ ఎంత అనేది బయటికి రాలేదు. ప్రస్తుతం ధర్మ ప్రొడక్షన్స్ హౌస్‌లో కరణ్ జోహార్ వాటా 90 శాతానికిపైగా ఉంది. మిగతా 9.24 శాతం ఆయన తల్లి హిరూ జోహార్ వద్ద ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.